


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-03-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 153 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా గట్టిగా ప్రయత్నిస్తాం

# ఎంతటి పోరాటానికైనా సిద్ధం

### లక్ష్య సాధన కోసం అందరినీ కలుపుకుపోతుంది

### ప్రధానమంత్రిని కలవడమే కాదు అసెంబ్లీలో తీర్మానం కూడా చేస్తారు

### విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్‌తో కూడిన సంస్థ

### ఇందుకోసం ఎంత దూరమైనా పోరాడుతాం

### నిర్ణయాన్ని మార్చుకోవాలని మరోసారి కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం

### రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా గట్టిగా ప్రయత్నిస్తామని ఈ విషయంలో ఎంతటి పోరాటా నికైనా సిద్ధమని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగర పార్టీ కార్యాలయంలో మంత్రులు అవంతి శ్రీనివాస్, కురసాల కన్నబాబు,ఎంపి యం.వి.వి సత్యన్నారాయణతో కలసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ ప్రధానమంత్రికి లేఖ రాశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై పునరాలోచించాలని ఆ లేఖలో కోరారు. అదే విషయాన్ని కేంద్ర ఉక్కు శాఖ మంత్రికి కూడా తెలియజేశారు.

కేంద్ర మంత్రి సమాధానంతో నిరాశ : 'సోమవారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

తరువాయి 2లో..

### ప్రైవేటీకరించవద్దు..

# నిర్ణయం మార్చుకోండి

- వైజాగ్ స్టీలుప్లాంటు ప్రైవేటీకరణ ఆపండి
- ప్రధాని మోదీకి సీఎం వైఎస్ జగన్ మరో లేఖ



విజయవాడ: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి మరోసారి లేఖ రాశారు. స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరించవద్దని, కేంద్రం నిర్ణయం మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోరిన సీఎం జగన్, తనతో పాటు అఖిలపక్షాన్ని కూడా తీసుకువస్తానని పేర్కొన్నారు. "కేంద్ర ప్రకటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆంధ్రుల మనోభావాలతో ముడిపడిన అంశం. స్టీల్‌ప్లాంట్‌పై ప్రత్యక్షంగా 20వేల కుటుంబాలు ఆధారపడ్డాయి. అఖిల పక్షం, కార్మిక సంఘాల ప్రతినిధులను వెంట తీసుకొస్తాం. ఏపీ ప్రజలు, కార్మికుల అభిప్రాయాలను మీ ముందు ఉంచుతాం. ప్లాంట్ పునరుద్ధరణకై మన ముందున్న ఆప్షన్లను నేరుగా వివరిస్తాం" అని సీఎం వైఎస్ జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ప్లాంట్‌పై దృష్టిపెడితే కచ్చితంగా లాభాల్లోకి వచ్చే అవకాశం ఉందని తళిపునరుద్ఘాటించారు.

## రాజీనామా చేస్తే ప్రైవేటీకరణ ఆగుతుందా

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి: ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేస్తే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగుతుందా? రాజీనామాలు చేయడం వల్ల ఉపయోగాలు ఏమైనా ఉన్నాయా? అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ప్రశ్నించారు. తెదేపా ఎమ్మెల్యేలు ఐదారుగురు రాజీనామా చేస్తే వైకాపాకు చెందిన 151 మంది రాజీనామాలు చేయాలని అచ్చెన్నా యుడు అనడం అర్థరహితంగా ఉందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రంపై ఉమ్మడిగా పోరాడి సాధించాలన్నారు. పంచాయతీ

తరువాయి 2లో..

## 24గంటల్లో 20లక్షల డోసులు పంపిణీ!

దిల్లీ: భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్ పంపిణీ శరవేగంగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా నిత్యం లక్షల డోసులను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. తాజాగా 24గంటల వ్యవధిలో అత్యధికంగా 20లక్షల 19వేల డోసులను పంపిణీ చేసింది. టీకా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒకేరోజు ఈస్థాయిలో కొవిడ్ డోసులు అందించడం ఇదే ప్రథమం. దీంతో ఇప్పటివరకు 2కోట్ల 30లక్షల డోసులను అందించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

జనవరి 16న దేశంలో కొవిడ్ టీకాను ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం, తొలి దశలో దాదాపు కోటి మంది కరోనా యోధులకు టీకాను అందించింది. మార్చి ఒకటో తేదీ నుంచి రెండో దశలో భాగంగా 60ఏళ్లు పైబడినవారికి టీకా

తరువాయి 4లో..

## 'స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణపై సీఎం జగన్ సూచనలు చేశారు'

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనను కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ అంశంపై ప్రధానికి సీఎం జగన్ మరోసారి లేఖ రాశారని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరినట్లు వెల్లడించారు. అఖిలపక్షాన్ని, కార్మిక సంఘం నేతలను తీసుకొస్తానని లేఖలో పేర్కొన్నారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కేంద్ర పరిధిలోని అంశమని తెలిపారు. వంద శాతం కేంద్రం ఆధీనంలోని పరిశ్రమ అని తెలిపారు.

స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణపై సీఎం జగన్ పలు సూచనలు కూడా చేశారని సజ్జల పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా

తరువాయి 2లో..

## కోల్‌కతా అగ్నిప్రమాదం బాధాకరం : రాష్ట్రపతి



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 9కి చేరింది. కాగా, ఈ ఘటనపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. 'కోల్‌కతా అగ్నిప్రమాద ఘటన నన్ను కలచి వేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని కోవింద్ ట్వీట్‌లో పేర్కొన్నారు. 'కోల్‌కతాలో భారీ అగ్ని ప్రమాద

తరువాయి 2లో..






# పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాలో జీవీఎంసీ, నర్సీపట్నం, ఎలమంచిలి ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. మంగళవారం జివిఎంసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుత, స్వేచ్ఛా వాతావరణంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. విశాఖ నగరంలో 98, ఎలమంచిలిలో 22, నర్సీపట్నంలో 28 మొత్తం 148 వార్డులు, జీవీఎంసీలో 1712, ఎలమంచిలి 44 నర్సీపట్నం 56 మొత్తం 1812 కేంద్రాలలో పోలింగ్ జరుగుతుందన్నారు.

2020 మార్చి నెల నాటి ఓటర్ల జాబితా ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి ఈ ఎన్నికలలో ఓటర్ల జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో 18,05,311మంది ఓటర్లు పాల్గొంటారని, 9,04,430 మంది పురుషులు కాగా 9,00,756 మంది స్త్రీలు, 125 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 1712 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిలో 240 సమస్యాత్మకమైన కేంద్రాలు, 654 అత్యంత సమస్యా త్మకమైన కేంద్రాలుగా గుర్తించా మన్నారు. ఎలమంచిలిలో 44 పోలింగ్ కేంద్రాలలో 14 సమస్యా త్మక, 21 అత్యంత సమస్యాత్మ కమైన కేంద్రాలు, నర్సీపట్నంలో 56 పోలింగ్ కేంద్రాలలో 22సమస్యాత్మక, 18 అత్యంత సమస్యాత్మకమైన కేంద్రాలు వున్నట్లు చెప్పారు. తగిన పోలీసు బందోబస్తుతో పాటు వీడియోగ్రఫీ, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నా మని, సూక్ష్మ పరిశీలకులతో పాటు మొత్తం 10,661 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారని చెప్పారు.

జివియంసిలో 98 మంది, ఎలమంచిలి 6, నర్సీపట్నం 5 జోనల్ మేజిస్ట్రేట్స్, 216 మంది రూట్ ఆఫీసర్ లను నియమించామని, బ్యాలట్ బాక్సులు జివియంసిలో 2957, ఎలమంచిలి 44, నర్సీపట్నం 56 మొత్తం 3057 బాక్సులు వాడుతున్నట్లు వెల్లడించారు.

86 శాతం పైగా వోటరు స్లిప్పుల పంపిణీ/ స్లిప్ లేకపోయినా వోటు వేయవచ్చు జివియంసిలో 86.8 శాతం, ఎలమంచిలి 86.9 శాతం, నర్సీపట్నం 91 శాతం వోటర్ల స్లిప్పులు పంపిణీ జరిగిందన్నారు. మిగిలనవి తాళం వేసివున్నందున లేదా ఇల్లు మారినందున అందించలేక పోయారన్నారు.

వోటరు జాబితాలో పేరు వున్నట్లయితే వోటరు స్లిప్పు లేక పోయినప్పటికీ ఎపిక్ కార్డు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్టు, పాన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు కార్డు, పెన్షనర్ల డాక్యుమంట్, ఫోటో వున్న ఎటియం

తరువాయి 2లో..

# ఓటు వేయుటకు అనుమతి

శ్రీకాకుళం : జిల్లాలో జరుగుతున్న ఇచ్ఛాపురం, పలాస - కాశీబుగ్గ, పాలకొండ పురపాలక సంఘాల పరిధిలో ఓటును కలిగి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకొనుటకు రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓటును కలిగిన ఉద్యోగులకు సంబంధిత యాజమాన్యాలు రెండు నుండి మూడు గంటల సమయం ఓటు వేయుటకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగు ప్రారంభం అవుతుందని, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

***కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ :*** మునిసిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పోలింగు జరిగే 10వ తేదీతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే 14వ తేదీన కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# కోవేక్సిన్ టీకాకు 114 కేంద్రాలు ఏర్పాటు

**-డిఎంహెచ్ఓ డా. కె.సి.చంద్రనాయక్ -**



శ్రీకాకుళం : కోవిడ్ వేక్సినేషన్ టీకాను వేసేందుకు జిల్లాలో 114 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.సి.చంద్రనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 105 ప్రభుత్వ ఆసుపత్రులు ( పాథమిక, సామాజిక, పట్టణ, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు) తో పాటు 9 ఆరోగ్య శ్రీ అనుబంధ ప్రైవేటు ఆసుపత్రులలో టీకాను పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కోవిడ్ టీకాను ఉచితంగా పొందవచ్చని, అదే ప్రైవేటు ఆసుపత్రులలో ఐతే రూ.250/-లు ఒక డోస్ నకు చెల్లించి ఈ వ్యాక్సినేషన్ పొందవచ్చని ఆయన స్పష్టం చేసారు. 60 ఏళ్లు పైబడిన వారితో పాటు 45-59 మధ్య వయస్సు కలిగి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారందరూ కోవిడ్ వేక్సిన్ పొందేందుకు అర్హులని చెప్పారు. వ్యాక్సిన్ చేయించుకునేందుకు వచ్చేవారు ముందుగా వారి వివరాలను https://www.covin.gov.in ఆన్ లైన్ పోర్టల్ నందు నమోదు చేసుకొని తగిన గుర్తింపు వివరాలతో కూడిన ఐడెంటిటీ ప్రూఫ్ లతో వ్యాక్సిన్ కేంద్రాలకు వెళ్లి టీకాను పొందవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన అక్కులపేట, అక్కుపల్లి, అచ్యుతాపురం, బైదలాపురం, బత్తిలి, భామిని, బిట్టివాడ, బొడ్డాం, బుడితి, బూరాడ, చొర్లంగి, దండుగోపాలపురం, దూసి, గంగువాడ, గోవిందపురం, గుప్పిటిపేట,కింతలి, కొత్తపల్లి, కురిగాం, నిమ్మాడ, పాతర్లపల్లి, రావాడ, రాజాపురం, రెంటికోట, సరుబుజ్జిలి, సిరిపురం, శ్రీకూర్మం, సైరిగాం, తాడివలస, తొగరాం, ఉర్లాం, వీరఘట్టం, వెంకటాపురం, అన్నవరం, బాలేరు, బాతువ, బట్టిగల్లూరు, బోరుభద్ర, బుడుంబోకాలనీ, చాపర, గుత్తావిల్లి, కరజాడ, కొలిగాం, కొర్లాం, కుసిమి, మాకివలస, యం.సింగుపురం, మండాకురిటి, మర్రిపాడు, యం.యస్.పల్లి, నౌపడ, బూర్జ, జి.సిగడాం, హిరమండలం, జలుమూరు, కంచిలి, కె.కొత్తూరు, యల్.యన్.పేట, లావేరు, మందస, మెళియాపుట్టి, నందిగాం, పోలాకి, ఆమదాలవలస, సంతబొమ్మాళి, సంతకవిటి, సారవకోట, తిలారు, వజ్రపుకొత్తూరు, కళింగపట్నం, బోరివంక, దోన్ భాయి, వంగర, పాగిరి, పొన్నాడ, గార, మురపాక, ఎచ్చెర్ల, సింగుపురం, బెలగాంలలో ఉచితంగా టీకాను పొందవచ్చని చెప్పారు. వీటితో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు అయిన హరిపురం, నరసన్నపేట, పొందూరు, రణస్థలం, సీతంపేట, కోటబొమ్మాళి, కొత్తూరు, ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పాతపట్నం, పలాస, సోంపేట మరియు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ హెల్త్ సెంటర్లయిన ఇచ్ఛాపురం, పాలకొండ, టెక్కలి, ఐ.ఏ.నాయుడు కాలనీ, మెట్టకీవలస మరియు శ్రీకాకుళం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాయిన పలాస, గుజరాతీపేట, ఆదివారం పేట, బర్మాకాలనీ, దమ్మలవీధి, ఏరియా ఆసుపత్రులయిన పాలకొండ,రాజాం కేంద్రాలలో కోవిడ్ వేక్సినేషన్ టీకాను ఉచితంగా పొందవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. అలాగే ఆరోగ్యశ్రీ అనుబంధ ప్రైవేటు ఆసుపత్రులయిన బగ్గు సరోజిని దేవి ఆసుపత్రి, సింధూర, కిమ్స్ సాయి శేషాద్రి, జి.ఎం.ఆర్.వరలక్ష్మి, అమృత, జెమ్స్, డా.గొలివి, పి.వి.యస్.రామ్మోహన్ రావు, రిమ్స్ ఆసుపత్రిలోని నెఫ్రో ప్లస్ నందు రూ.250/-లు చెల్లించి వేక్సిన్ పొందవచ్చని, ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు.

# ప్రశాంతంగా ఎన్నికల సామగ్రి పంపిణీ



శ్రీకాకుళం : జిల్లాలో జరుగుతున్న ఇచ్ఛాపురం, పలాస - కాశీబుగ్గ, పాలకొండ పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణకు సామగ్రి పంపిణీ ప్రశాంతంగా పూర్తి అయింది. మంగళ వారం ఉదయం ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమం ఆయా మునిసిపాలిటీల పరిధిలో ప్రారంభం అయింది. జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ పాలకొండ మునిసిపాలిటి పరిధిలో సామగ్రి పంపిణీని పరిశీలించారు. సామగ్రి పంపిణీ పూర్తి అనంతరం సంబంధిత రూట్ లలో వాహనాలలో పోలింగు అధికారులు, సిబ్బందిని పంపించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జాయింట్ కలెక్టర్లు తెలిపారు. ఎన్నికల పరిశీలకులు చక్రవర్తి కూడా ఏర్పాట్లను పరిశీలించారు. తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇచ్ఛాపురం మునిసిపాలిటిలో 28,905 మంది ఓటర్లు, పలాస %--% కాశీబుగ్గ మునిసిపాలిటిలో 42,836 మంది ఓటర్లు, పాలకొండ నగర పంచాయతీలో 19,418 మంది ఓటర్లు వెరశి 91,159 మంది ఓటర్లు తమ ఓటుహక్కును మంగళవారం వినియోగించుకోనున్నారు. ఇచ్ఛాపురం మునిసిపాలిటికి పోలింగు, కౌంటింగు సిబ్బందిగా 371 మందిని, పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటికి 503 మందిని, పాలకొండ నగర పంచాయతీకి 209 మందిని వెరశి 1083 మందిని నియమించారు. మొత్తం 12 జోన్లు, 19 రూట్ లుగా ఏర్పాటు చేసారు. ప్రిసైడింగు అధికారులుగా 536 మందిని నియమించగా, మైక్రో అబ్జర్వర్వుగా 91 మందిని నియమించారు. 111 పోలింగు కేంద్రాలను సున్నిత, అతిసున్నిత పోలింగు కేంద్రాలుగా గుర్తించారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధం



విశాఖపట్నం : విశాఖ లో నేడు జరగనున్న కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అదికారులు సర్వం సిద్దం చేసారు.ఈమేరకు బుదవారం విశాఖ లో జరగనున్న కార్పోరేషన్ ఎన్నికలకు సంబందించి జీవీఎంసీ జోన్ -5 ఎన్నికల ప్రత్యేక అదికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.

ఎన్నికల విధుల్లో పాల్గనె సిబ్బందికి ప్రత్యేక వాహనాల్లో మంగళ వారం సాయంత్రం ఆయా బూతులు తరిలించారు. ఎన్నికల విధులకు సంబందించి విధులకు హజరైన సిబ్బందిని జీవీఎంసీ జోన్ - 5 ఎన్నికల అధికారి పి.సింహచలం , వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి శ్రీ పాదరావు పర్యావేక్షించారు .

# జిజిహెచ్ లో కలర్ డాప్లర్ మెషిన్



శ్రీకాకుళం : శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో కలర్ డాప్లర్ మెషిన్ అందుబాటులోనికి వచ్చింది.

ఈ మెషిన్ ద్వారా శరీరంలోని రక్తప్రసరణ వ్యవస్థ పరీక్షించుటకు ఉపయోగ పడుతుంది. శస్త్ర చికిత్సల నిపుణులు డా.అపరంజి దీనిని పర్యవేక్షణ చేస్తారు.

సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి కొత్త ఆపరేషన్ థియేటర్ లో శస్త్ర చికిత్సలు డా.అపరంజి ఆధ్వర్యంలో జరుగుచున్నవి.

ఈ యూనిట్ ను సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఏ.కృష్ణ మూర్తి మంగళవారం ప్రారంభించారు. సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ డాప్లర్ మెషిన్ వలన శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిపుణులు, మత్తు వైద్య నిపుణులు డాప్లర్ మెషిన్ ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేసారు

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిరసిస్తూ అర్ధనగ్న ప్రదర్శన




విశాఖపట్నం : విశాఖ ఉక్కు, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ,ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద యెత్తున మోకాళ్ళ పై అర్ధనగ్న నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఏ.పి. నిరుద్యోగ జె.ఎ.సి. రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ ,ఎ.యు. విద్యార్థి నాయకుడు ,శిరల శాయం, వావులపలి శ్యాం సుందర్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా 32 బలిదానాలు ద్వారా 1979 లో విశాఖ ఉక్కును సాధించుకున్నాం. ఆ తరువాత ఇప్పటివరకూ ఈ ప్రాంతానికి మరి ఏ భారీ ప్రాజక్టు ఇంతవరకూ కేటాయించలేదు. ఒక పక్కనిరుద్యోగం తాండవిస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆ ఉన్న ఒక్క విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం వల్ల బి.సి., ఎసీ,, ఎస్టీ మైనార్టీ ఉద్యోగ రిజర్వేషన్లు కోల్పోతాం కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణయం వెనక్కి తీసుకునేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అన్నిరాజకీయపార్టీల ప్రజాప్రతినిధుల మద్ధతును సంతకాల సేకరణ ద్వారా ఐక్యం చేస్తామని సమయం హేమంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.యు. విద్యార్థి నాయకులు సమయం హేమంత్ కుమార్, శిర్ల శ్యాం, వావిలపల్లి శ్యాం సుందర్ నాయుడు, బుద్ధల ప్రసాద్, అడపా పవన్, రమణ, జి. ఉదయ్ ప్రసాద్, సనపల తిరుపతి రావు, ముదిలి సంతోష్, శీరా సత్తిరాజు, లక్ష్మి, రమ్య తదితరులు పాల్గన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా గట్టిగా ప్రయత్నిస్తాం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ప్రతి ఒక్కరినీ తీవ్ర నిరాశ, ఆందోళ నకు గురి చేసింది.

అత్యుత్తమ సంస్థ:

'దీర్ఘకాల పోరాటంతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నాం. దశాబ్ద కాలం పాటు జరిగిన ఉద్యమంలో దాదాపు 32 మంచి ప్రాణాలర్పించారు. ప్రత్యక్షంగా 20 వేల మందికి ఉపాధి కల్పిస్తూ, పరోక్షంగా ఇంకా ఎందరికో ఉపాధి కల్పించి, నవరత్నాలులో ఒకటిగా నిల్చింది. 2002 నుంచి 2015 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం అత్యుత్తమ పని తీరు ప్రదర్శించి లాభాల బాటలో నడిచింది'.

ప్లాంట్ విలువ:

'ప్లాంట్‌కు 19,700 ఎకరాల భూమి ఉంది. దాని విలువ దాదాపు లక్ష కోట్లు ఉంటుంది. సంస్థ సామర్థ్యం 7.3 మిలియన్ టన్నులు. దాన్ని ఇంకా పెంచడానికి చర్యలు మొదలు పెట్టారు. విశ్వవ్యాప్తంగా ఆర్థిక మాంద్యంతో 2014 నుంచి సంస్థ నష్టాలబాటలో పడింది'.

నష్టాలకు కారణాలు:

'సొంతంగా గనులు లేకపోవడం, ఎక్కువ వడ్డీకి రుణాలు తేవడం కూడా కారణమయ్యాయి. సొంత గనులు ఇచ్చి, రుణాలను ఈక్విటీగా మార్చడంతో పాటు, సొంత గనులు ఇస్తే దాన్ని లాభాల బాటలోకి మళ్లించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది'.

రెండు ప్రత్యామ్నాయాలు:

'ఒకటి సొంత గనుల కేటాయింపు. రెండోది 14 శాతం వడ్డీతో ఉన్న రుణాలను ఈక్విటీగా మారిస్తే వడ్డీ భారం తగ్గుతుంది. అదే వ్యిధంగా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయొచ్చు. తద్వారా ప్రజల నుంచి షేర్ల రూపంలో సేకరించవచ్చు. సంస్థను ప్రైవేటీకరించకుండా, స్టాక్ ఎక్సేంజ్‌లో లిస్ట్ చేస్తే, ప్రజలే వాటాలు కొనుక్కుంటారు'.

నెలకు రూ.200 కోట్లు:

'సొంత గనులు లేకపోయినా గత ఏడాది డిసెంబరు నుంచి ప్రతి నెల రూ.200 కోట్ల లాభం ఆర్జిస్తోంది. అయినా సంస్థ పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయిందని కేంద్రం చెబుతోంది'.

ఇనుప ఖనిజం భారం:

'నిజానికి టన్ను ఇనుప ఖనిజాన్ని బైలాడిల్లాలోని ఎన్‌ఎండీసీకి చెందిన గనుల నుంచి రూ.5260కు కొనుగోలు చేస్తున్నారు. సంస్థకు సొంత గనులు లేకపోవడం వల్ల అది చాలా భారమవుతోంది. దేశంలో మిగతా స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నాయి. వాటి ద్వారా 60 శాతం అవసరాలు తీర్చుకుంటూ, మిగిలిన 40 శాతం ఎన్ఎండీసీ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. సొంత గనులు లేకపోవడం వల్ల విశాఖ ఉక్కు కర్మాగారంపై రూ.3472 కోట్ల భారం పడుతోంది'.

ప్రధాని అప్పాయింట్‌మెంట్ కోరారు:

'ఇవన్నీ వివరించడం కోసం అప్పాయింట్‌మెంట్ ఇవ్వాలని ప్రధాని గారిని గౌరవ సీఎం శ్రీ వైయస్ జగన్ కోరారు. ఆయనతో పాటు అఖిలపక్షం బృందం, కార్మిక సంఘాల నాయకులను కూడా వెంట తీసుకువెళ్తారు.

విశాఖ స్టీల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంది. లక్ష్య సాధన కోసం అందరినీ కలుపుకుపోతుంది'.

అసెంబ్లీలో తీర్మానం:

'కేవలం ప్రధానిని మాత్రమే కలవకుండా, అసెంబ్లీలో కూడా తీర్మానం చేస్తారు. కేంద్ర నిర్ణయాన్ని ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది సెంటిమెంట్‌తో కూడుకున్న విషయం. ప్రజలు కూడా ఒప్పుకోరు.

కాబట్టి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్రానికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. ఆ ప్రక్రియలో ఎంత దూరమైనా పోరాడుతామని తెలియజేస్తున్నాము'.. అని శ్రీ విజయసాయిరెడ్డి వివరించారు.

స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడంలో రాజీ పడబోము: అవంతి శ్రీనివాస్

'ఇది రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అంశం. దీని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వైయస్సార్‌సీపీ కానీ, సీఎం శ్రీ వైయస్ జగన్ కానీ వ్యతిరేకిస్తున్నారు. కానీ మాకు తెలిసి ఇది జరుగుతోందని కొన్ని పత్రికలు రాశాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దాన్ని ఎలాగైనా అడ్డుకుంటాం. దానిపై సీఎం గారు మరోసారి ప్రధానమంత్రి గారికి లేఖ రాశారు. కొన్ని లక్షల మంది ఉద్యమంతో, 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న సంస్థ. కాబట్టి ప్రైవేటీకరణ కాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తాం'.

'విశాఖ స్టీల్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా లేదని కేంద్రం చెబుతోంది. మరి భూమి, నీరు, విద్యుత్ ఇక్కడ ఇవ్వకుండానే పరిశ్రమ వచ్చిందా? ఆనాడు వేల మంది రైతులు వేలాది ఎకరాల భూమి ఇచ్చారు. పరిశ్రమ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించారు. రెండు దశాబ్దాల ఉద్యమంతో సాధించుకున్న సంస్థను, రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని, నష్టాలు వస్తున్నాయి కాబట్టి, అమ్మేస్తున్నామని చెప్పడం సరి కాదు'.

'మరోవైపు చంద్రబాబునాయుడు గారు, ఎంతసేపూ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కానీ కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఎంతైనా పోరాడుతాము. గల్లీలోనూ, ఢిల్లీలోనూ పోరాడుతాము. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు'.

## పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

కార్డు,రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు, సైనిక గుర్తింపు కార్డులు మొదలైన 20రకాల గుర్తింపు కార్డులను చూపించి తమ వోటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఎన్నికల నియమావళి మరింత పటిష్టంగా అమలుకు స్క్వాడ్స్, సర్వేలెన్స్ టీములను రెట్టింపు చేశామన్నారు. ఎయూ ఇంజనీరింగ్ కళాశాలలో జివియంసి రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలమంచిలిలో ఇండోర్ స్టేడియంలో, నర్సీపట్నంలో ఎ.ఎస్.ఆర్. డిగ్రీకాలేజిలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ప్రతి వోటరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి 2007లో జరిగిన జివియంసి ఎన్నికల్లో 52 శాతం వోటింగ్ మాత్రమే నమోదైనదని, ప్రస్తుతం నగరం విస్తృతమైనదని, జనాభా పెరిగినందున ఓటు కలిగిన ప్రతివారూ తప్పక ఓటు వేయాలని, వోటింగ్ శాతం ఎక్కువగా వుంటే మంచి అభ్యర్డులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అందరికీ అందుబాటులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 10వ తేదీన ఉద్యోగులకు శలవు లేదా పర్మిషన్ జిల్లాలో పురపాలక ఎన్నికలు జరుగుతున్న పట్టణాలు, నగరంలో 10వ తేదీన ఉద్యోగులు వోటు వేసేందుకు వీలుగా శలవు లేదా 3 గంటల పర్మిషను మంజూరు చేయమని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు.

ఈ సమావేశంలో నగర పోలీసు కమిషనరు మనీష్ కుమార్ సిన్హా, పోలీసు సూపరింటెండెంట్ కృష్ణారావు, జివియంసి కమిషనరు నాగలక్ష్మి, డిసిపి ఐశ్వర్యారస్తోగి పాల్గొన్నారు.

## కోల్‌కతా అగ్నిప్రమాదం బాధాకరం : రాష్ట్రపతి

ఘటన చోటుచేసుకోవడం బాధాకరం. ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతికి గురయ్యాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని మోదీ ట్వీట్‌లో వెల్లడించారు. మరోవైపు అగ్నిప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ.2లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ట్విటర్ ద్వారా వెల్లడించింది. పీఎం జాతీయ రిలీఫ్ ఫండ్ కింద రూ.2లక్షలు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొంది. గాయపడిన వారికి రూ.50వేల ఇవ్వనున్నట్లు పీఎం కార్యాలయం ప్రకటించింది. కోల్‌కతాలోని స్ట్రాండ్ రోడ్‌లోని 13 అంతస్తుల భవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ భవనంలో తూర్పు, ఆగ్నేయ రైల్వేకు చెందిన కార్యాలయాలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా.. వారిలో నలుగురు అగ్నిమాపక సిబ్బంది, ముగ్గురు రైల్వే అధికారులు, ఓ పోలీసు అధికారి ఉన్నారు. ఇప్పటికే ప్రమాదానికి గల కారణాలపై విచారణను ఆదేశిస్తూ రైల్వే శాఖ మంత్రి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.

## 'స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణపై సీఎం జగన్ సూచనలు చేశారు'

చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రా సెంటిమెంట్‌లో ఒక భాగమని చెప్పారు. విశాఖ ఉక్కుపై పవన్ కల్యాణ్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వక్రబుద్ధితో చంద్రబాబు, ఎల్లో మీడియా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంపై విషప్రచారం చేసేలా కథనాలు ప్రచురించాయని తెలిపారు. వాళ్ల తల నిండా విషమే కాబట్టి విషపూరిత వార్తలు రాస్తున్నారని దుయ్యబట్టారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా గట్టిగా ప్రయత్నిస్తాం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

ఎన్నికల్లో ఓటమి రుచి చూసిన చంద్రబాబు ఉక్రోషంతో మాట్లాడుతున్నారని అన్నారు. తెదేపా సహా అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లను దిల్లీ తీసుకెళ్తామని సీఎం జగన్ చెప్పారని.. తెదేపా హయాంలో ఏ సమస్యపైన అయినా అఖిలపక్షం పెట్టారా? అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ వైకాపా 90 శాతం స్థానాలను వైకాపా గెల్చుకుంటుందని పెద్దిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఐఐటిజెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ



సెంటర్‌హెడ్ పెండెల మస్తాన్‌రావు



యశ్వసిని రొంగలి | పారుపూడి సిద్ధార్థ | రక్షణ్‌తేజ్ బగ్గమ్ | ఇంద్రనీల్ మనోజ్‌కుండ్లే

విశాఖపట్నం : సోమవారం ప్రకటించిన జెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ వైజాగ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. తొలివిడత ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల ఫలితాలు 'పర్సంటైల్'లో వెల్లడించడం జరిగింది. ఫిట్జీ వైజాగ్ సెంటర్ నుంచి 296మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 119 మంది పర్సంటైల్ పైగా సాధించారు. యశస్విని రొంగళి 99.966 పర్సంటైల్‌తో ప్రథమస్థానంలో నిలువగా, రక్షణ్‌తేజ్ బగ్గమ్ 99.962, ఇంద్రనీల్ మనోజ్ కుండ్లే 99.934, పారుపూడి సిద్ధార్థ 99.902 సాధించారు. ఈ సందర్భంగా సెంటర్‌హెడ్ పెండెల మస్తాన్‌రావు మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

# ఉక్కు పరిపాలన భవనం ముట్టడి



గాజువాక: విశాఖ ఉక్కు ఉద్యమం ఉగ్ర రూపం దాల్చింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదని స్పష్టం చేయడంతో కార్మిక వర్గాలు సోమవారం రాత్రి నుంచి కూర్మన్నపాలెంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం స్టీల్ ప్లాంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉక్కు అడ్మిన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఉక్కు డైరెక్టర్ వేణుగోపాల్ కారును ఆందోళనకారులు అడ్డగిం చారు. గో బ్యాక్ అంటూ నినదించారు. ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతోంది. విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ప్రాణత్యాగాలకు సిద్ధంగా ఉన్నామని కార్మిక నేతలు స్పష్టం చేశారు. ఇదిలా వుండగా స్టీల్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకోవడంతో భారీగా ఎత్తున పోలీసు బలగాలు అక్కడకు చేరుకున్నాయి. అయిన ఉద్యమ కారులు వెనుదిరగలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో తమదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. స్టీల్ప్లాంట్ లో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు.

# టిఎస్సార్ ఆధ్వర్యంలో 11న మహాశివరాత్రి ఉత్సవాలు



విశాఖపట్నం : కోవిడ్ నిబంధనలు అనుసరించి ఈ ఏడాది ఆర్‌కె.బీచ్ వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మాజీ కేంద్ర మంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈనెల 11వతేదీ ఉదయం 9.30 గంటల నుండి కోటి ఎనిమిది శివలింగాలకు మహా కుంభా భిషేకం ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం స్వామి వారి కల్యాణం, రాత్రి జాగరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మహా కుంభాభిషేకానికి విచ్చేసిన భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్లు పంపిణీ చేయనున్నట్లు టిఎస్సార్ తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో దర్శనానికి విచ్చేసిన వారికి తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని కోరారు. భక్తులకు అనుకూలంగా ఆర్‌కె.బీచ్ వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిఎస్సార్ పేర్కొన్నారు. డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 36వ మహాకుంభాభిషేకం ఇది.

# తాగునీటి బోరుకు మరమ్మతు పనులు



తాగునీటి బోరు మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామ శివారులో గల తాగు నీటి బోరుకు మంగళవారం మరమ్మతు పనులను చేపట్టారు. గత రెండేళ్ల నుంచి మంచి నీటి బోరు మరమ్మతు గురికావడంతో నీటి కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గా మల్ల శ్రీనివాసరావు ఎన్నికైన వెంటనే పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై దృష్టిసారించారు. ఇందులో భాగంగా మంగళవారం బోరు మరమ్మతు పనులను చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రావు తో పాటు వార్డు మెంబర్ ఆడారి సోమేశ్వర రావు, యూత్ లీడర్ ఆడారి కోటి ఆది బాబు, గ్రామ వాలంటీర్ కె. నానాజీ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంలో సంస్కరణలు

మాకవరపాలెం : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నూతన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఏపిఒ వరలక్ష్మి తెలిపారు. ఇకపై శ్రమశక్తి సంఘాలలో మహిళలనే మేట్లుగా నియమించాలని ఆదేశాలు అందాయన్నారు. సభ్యులుగా ఉన్న పది నుంచి 30 మంది కూలీలను శ్రమశక్తి సంఘాలుగా ఏర్పాటు చేసి వారి ద్వారా ప్రభుత్వం కల్పించే పనులను చేయించాలన్నారు. ఈ గ్రూపులకు మేట్లుగా ఇప్పటి వరకు స్త్రీలు, పురుషులు ఉండేవారు. ఇటీవల ప్రభుత్వం ఈ నిబంధనలను మార్పు చేసి, కేవలం మహిళలనే గ్రూపునకు ఇద్దరు చొప్పున నియమించాలని ఆదేశించిందని చెప్పారు.

## లిడ్డంగి గ్రామంలో తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలి : సీపీఎం



అరకులోయ : అరకులోయ మండలం లోతేరు పంచాయితీ లిడ్డంగి గ్రామంలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని లిడ్డంగి గ్రామం లో పర్యటించిన సిపిఎం బృందం డిమాండ్ చేస్తున్నది. లిడ్డంగి గ్రామంలో 20 కుటుంబాలు 120 మంది జనాభా కలిగి ఉన్నారని, పారే గడ్డలో కలుషిత నీరు తాగుతున్నారని, వర్షాకాలంలో బురద నీరు, వేసవికాలంలో నీరు దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటీవల ఈ గ్రామంలో ఇద్దరు మరణించారని, తలనొప్పులు చాతినొప్పులు, కడుపునొప్పులు,నరాలు లాగడం వంటి వ్యాధులతో 6గురు అరకు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రావిటీ స్కీం ద్వారా 1200 మీటర్ల దూరంలో ఉన్న ఊటనీరు పైపు లైన్ ద్వారా అందించాలని, లిడ్డంగి గ్రామంలో రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలని ,మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుచేసి పౌష్టిక ఆహారం అందించాలని, గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కలిపి ఆశ కార్యకర్త ను నియమించాలని, 15 మంది పిల్లలున్నారని ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

ఈ పర్యటనలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.సురేంద్ర, మండల నాయకులు పి. బాలదేవ్, గ్రామస్తులు బుద్రయ్య,రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు



కొయ్యూరు : కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో వైద్య సేవలు పొందుతున్న కొత్తపల్లి వాసులను బీజేపీ జిల్లా కార్యదర్శి, జడ్పీటీసీ అభ్యర్థి కూడా నూకరాజు పరామర్శించారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు వాంతులు విరోచనాలతో గత నాలుగు రోజులుగా బాధపడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక బీజేపీ కార్యకర్త ద్వారా తెలుసుకున్న నూకరాజు పిహెచ్‌సి వైద్య సిబ్బందికి తెలియజేశారు.

అనంతరం పార్టీ కార్యకర్తలు గ్రామస్థుల సహకారంతో మంగళ వారం వారందరిని రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తరలించారు. వైద్య సేవలు పొందుతున్న చిన్నారులు, పెద్దలను నూకరాజు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందిం చాల్సిందిగా పీహెచ్‌సి వైద్యాధికారి, సిబ్బందిని ఆయన కోరారు.

## రెండు గ్రామాల్లో తాగునీటి సమస్య

గొలుగొండ : మండల కేంద్రం గొలుగొండ పంచాయతీ శివారు శ్రీరాంపురం, కొత్తజోగుంపేట గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. రోడ్డు, కల్వర్టుల నిర్మాణంలో భాగంగా పైపులను తవ్వేయడంతో నీరు సరిగా రాని పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం



చోడవరం : పట్టణంలోని తామర చెరువు వీధిలో గల అభయ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉత్సవం సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం జిల్లా స్థాయి ఎడ్ల బండి పోటీలు, మధ్యాహ్నం స్థానిక మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో శివరాత్రి వేడుకలు

*నేడు వైభవంగా 85వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు*

*అక్కయ్యపాలెం సోమనాథ ఆలయ నమూనాతో రథయాత్ర*

*పలు ప్రాంతాలలో శాంతి, రథయాత్రాలు*



విశాఖపట్నం : పరమశివుడు మానవ దేహంలో దివ్యప్రవేశం చేసే పరమ రహస్యమే మహాశివరాత్రి పర్వదినం గొప్పతనం అని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు బి.కె. శివలీలా, బి.కె. రామేశ్వరీ అన్నారు. మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ శివరాత్రి రోజు భక్తులు యదావిధిగా చేపట్టే ఉపవాసములు, జాగరణలు మొదలైన వాటివలన సర్వపాపాలను హరింపచేసుకొనే అవకాశం కల్గుతుందన్నారు. పరమశివుడు కలియుగ పాపత్ములను పావనదేవాత్మలుగా ఈశ్వరీయ ధ్యానం ద్వారా తయారుచేస్తున్నారు. విశ్వంలో సంపూర్ణ శాంతిని స్థాపించి 100 శాతం శాంతి, పవిత్రత, సుఖముతో కూడిన బంగారు భారతాన్ని నవనిర్మాణం చేస్తున్నారన్నారు. శివరాత్రి పర్వదినం నైపథ్యంలో బుధవారం 85వ త్రిమూర్తి శివజయంతి, గీతాజయంతి వేడుకలను తమ సంస్థల కార్యాలయాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక అక్కయ్యపాలెం, 26వ వార్డు సచివాలయం ఎదురుగా సోమనాధ దేవాలయం నమూనాతో గొప్ప రథయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9:30 నుంచి ఈ రథయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అద్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్.దుర్గారావులు మాట్లాడుతూ ప్రతియేట బ్రహ్మకుమారీస్‌తో కలిసి శివరాత్రి పరమదినవేడుకలు జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము అన్ని పండుగులు నిర్వహిస్తు న్నామన్నారు. తొలుత విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజ్ పట్నాయక్‌లతో పాటు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు బి.కె. శివలీలా, రామేశ్వరి, శశికళ, సత్యవతి, లిలిత, దేవి, పావని, శైలేష్, సిద్దు తదితరులంత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని పరమశివుడు గొప్పతనాన్ని కీర్తించారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనను ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో




విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ లో వంద శాతం పెట్టుబడులు ఉపసంహరణ చేసి తీరుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనను ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం అల్లిపురం నాలుగు రోడ్ల జంక్షన్ లో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగల ఫలితంగా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను నేడు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడానికి సన్నాహాలు చేస్తూనే తాజాగా వంద శాతం పెట్టుబడులు ఉపసంహరణ చేసి తీరుతామని కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించడం చూస్తే బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడమే లక్ష్యంగా వ్యవహారిస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ నిర్ణయాన్ని ఆడ్డుకోవాల్సిన రాష్ట్ర అధికార పక్షం వైసీపీ, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ రెండు గోరంగా వైఫల్యం చెందాయని ఆరోపిస్తూ మరో పక్క జనసేన పార్టీ నాయకత్వం కూడా బీజేపీ నిర్ణయాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్నారని విమర్శించారు. రేపు జరగబోవు మున్సిపల్ ఎన్నికల్లో పై పార్టీల వారికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి చేయలేని వారు ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జి కాసులరెడ్డి, స్థానిక నాయకులు చామన విశ్వేశ్వరరావు, వెంకటేశ్వర రావు, సుబ్బరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ధరల సెగ !

ఇది మంటల కాలం. మండుతున్న ఎండలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు చురుక్కుమంటున్నాయి. కరోనా ప్రభావంతో ఉపాధి కోల్పోయి ఆదాయాలు పడిపోయిన జనానికి అధిక ధరలు పెనుభారంగా మారాయి. నూనెల ధరలు 40నుంచి 60శాతం పెరిగాయి. చింతపండు రూ. 200లకు చేరుకున్నది. ఇక పప్పుదినుసులు సరేసరి. సామాన్యుడికి 'ఏది కొనేటట్లులేదు-ఏమి తినేటట్లు లేదు'. హైదరాబాద్‌నగరంలో ఓ రిటైల్ వ్యాపారి సగటున రోజుకు రూ.60వేల నుంచి రూ.80వేల విలువగల సరుకులు అమ్మేచోట, ఇప్పుడు యాభై వేలకు పడిపోయిందంటే ఆహారవినియోగం ఏ స్థాయిలో తగ్గిపోయిందో ఊహించవచ్చు.

కొన్నేండ్లుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ధరల పెరుగుదలకు కారణమనే ఆరోపణ ఉన్నది. 2017 జూన్ నుంచి కేంద్రం 'దినసరి ధరల యంత్రాంగం' (డైలీ ప్రైస్ మెకానిజం)తో ఇంధన ధరలను లింక్ చేసింది. దాంతో రోజువారీగా యాభై పైసల చొప్పున పెట్రో ధరలు పెరుగుతున్నాయి. 2014లో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు బ్యారెల్ ధర 106.72 డాలర్లు. నేడది 65డాలర్లకు పడిపోయింది. అయినా పెట్రోల్ రేటు 42శాతం, డీజిల్ రేటు 26శాతం పెంచారు. పెట్రో ధరలు పెరగటానికి చమురు రంగాన్ని ఆదాయవనరుగా చూడటమే కారణం. పెట్రోలు ధరలో 67శాతం, డీజిల్ ధరలో 61శాతం పన్నులే ఉంటున్నాయి. పన్నులు లేకుంటే ముప్పై రూపాయలకే లీటర్ పెట్రోలు ఇవ్వవచ్చని విశ్లేషకుల అభిప్రాయం. వంటగ్యాస్ ధర 2014లో రూ.414 ఉంటే ఇప్పుడది రూ. 851కి చేరుకున్నది. నిత్యావసరంగా మారిన గ్యాస్, పెట్రో ధరలు పెరిగిపోవటంతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. అత్యవసరాలైన వాటిని సబ్సిడీద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

మన దేశ సముద్ర తీర ప్రాంతంలో విస్తారమైన చమురు, సహజవాయు నిక్షేపాలున్నాయి. వాటిని బయటకు తీసి శుద్ధి చేసి ప్రజలకు అందించవచ్చు. రవాణా, రిటైల్ వ్యయం పోను నలభై రూపాయలకే లీటర్ పెట్రోల్ ఇవ్వొచ్చు. గ్యాస్‌ను ఉచితంగానే పంపిణీ చేయవచ్చనే అభిప్రాయం ఉందంటే, ఎంత చౌకగా అందించవచ్చో అర్థం చేసుకోవచ్చు. ఆత్మనిర్భర్ గురించి గొప్పగా చెప్పే కేంద్ర ప్రభుత్వం చమురు రంగంలో స్వావలంబనను పట్టించుకోవటం లేదు. వాటిని ప్రైవేటు కంపెనీలకే కట్టబెట్టింది. మన ఇంధన అవసరాలకు ఇతర దేశాలపై ఆధారపడేట్లు చేస్తున్నది. దేశీయ సహజ వనరులను ప్రజావసరాలకు సద్వినియోగం చేయటంపైనే ప్రజాసంక్షేమం ఆధారపడి ఉంటుంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఇతరకారణాలతో వస్తువుల ధరలు పెరుగుతాయి. ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ధరల పెరుగుదలను అరికట్టాలి.

# అదే జరిగితే ఉక్కు పరిశ్రమలను మూసివేస్తాం



దిల్లీ: దేశంలో ప్రైవేటీకరించాలనుకున్న ఉక్కు పరిశ్రమలను కొనేందుకు ఎవరూ ముందుకు రానిపక్షంలో వాటిని మూసివేస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉక్కు కర్మాగారాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిపై రాజ్యసభలో భాజపా ఎంపీ సస్మిత్ పాత్ర అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ప్రైవేటీకరణ విభిన్న అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఐదేళ్లలో 5 ఉక్కు పరిశ్రమల ప్రైవేటీకరణకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) అనుమతి ఇచ్చిందని చెప్పారు.

ఉక్కు తయారీ రంగం నాన్‌స్ట్రాటజిక్ పరిధిలోకి వస్తుందని.. ఈ విభాగంలోకి వచ్చే ప్రభుత్వ రంగ వాణిజ్య పరిశ్రమలను సాధ్యమైనంత వరకు ప్రైవేటీకరిస్తామని.. లేనిపక్షంలో వాటిని మూసివేస్తామని తేల్చిచెప్పారు. ఆత్మనిర్భర భారత్ కోసం 2021 ఫిబ్రవరి 4న ప్రభుత్వ రంగ సంస్థల విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు.

ప్రభుత్వ రంగానికి చెందిన సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థలు సంస్థలకు వర్తిస్తుందన్నారు. ఈ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ అనేది ఆ రంగంలోని ట్రెండ్స్, పరిపాలనా సాధ్యాసాధ్యాలు, పెట్టుబడిదారుల ఆసక్తిపై ఆధారపడి ఉంటుందని అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు.

# గీతంలో ఎన్‌సిసి బాలికా కేడెట్‌ల శిక్షణ శిబిరం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నేషనల్ కేడెట్ కాప్స్ (ఎన్‌సిసి) రెండవ బెటాలియన్ (విజయనగరం) ఆధ్వర్యంలో బాలికా కేడెట్‌లకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బెటాలియన్ అధికారిణి మేజర్ శివాలీ శ్రీవాత్సవ తెలిపారు. గీతం వైద్య కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను బుధవారం తేది: 9-03-2021న ఆమె సమీక్షించారు. విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో పాటు ఎ.వి.ఎన్.కళాశాల, సెయింట్ జోసఫ్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి బాలికా కేడెట్‌లకు మార్చి 13వ తేదీ వరకు నాయకత్వ లక్షణాలు, భావప్రకటనా సామర్థ్యం వంటి అంశాల పై శిక్షణ ఇస్తామన్నారు. బాలికా కేడెట్‌లకు ఫైరింగ్, కంబాటింగ్ శిక్షణ ఉంటుందన్నారు. మొత్తం 160 మంది బాలికా ఎన్‌సిసి కేడెట్‌లు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు. కాగా గీతం ఎన్‌సిసి అధికారిణి డాక్టర్ పరిమళా వేణు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎన్‌సిసి బి,సి సర్టిఫికేట్ పరీక్షలపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఎన్‌సిసిలో బాలికలు చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

# కవి సమయం

## జీవితం – ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : మాఘు; తిథి : ద్వాదశి మ.3.21; శ్రవణం రా.9.36; వ.రా.1.38ల 3.14.

బుధవారం 10-03-2021

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచ యాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యా ర్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందుతారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్మలను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. k **కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

## 24గంటల్లో 20లక్షల డోసులు పంపిణీ!

అందిస్తోంది. జులై నాటికి దాదాపు 30కోట్ల మందికి టీకా ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు కొవిడ్ టీకా తీసుకున్న వారిలో కోటి 89లక్షల మందికి తొలి డోసు అందించగా, మరో 40లక్షల 65వేల మందికి రెండు డోసులు ఇచ్చారు. దేశంలో అత్యధికంగా రాజస్థాన్‌లో ఇప్పటివరకు 23లక్షల డోసులను అందించగా, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో 19లక్షల చొప్పున కొవిడ్ వ్యాక్సిన్ డోసులను అందించారు.

ప్రపంచవ్యాప్తంగా 31కోట్ల డోసులు..


కొవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనే వ్యాక్సిన్ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 116దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. వీటి ద్వారా ఇప్పటివరకు 31.2కోట్ల డోసులను పంపిణీ చేసినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. నిత్యం దాదాపు 80లక్షల డోసుల పంపిణీ జరుగుతోంది. కొవిడ్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేస్తోన్న దేశాల్లో అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే అక్కడ 9కోట్ల 20లక్షల డోసులను పంపిణీ చేశారు. చైనాలో 5కోట్లు, ఈయూలో 4కోట్లు, బ్రిటన్‌లో 2.3కోట్ల డోసులను అందించినట్లు సమాచారం. తర్వాతి స్థానంలో ఉన్న భారత్ కాస్త ఆలస్యంగా టీకా పంపిణీ ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు 2కోట్ల 30లక్షల డోసులను అందించింది. ఇదిలాఉంటే, భారత్‌లో కొవాగ్జిన్, ఆస్ట్రాజెనెకా రెండు టీకాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే.

# 49 వార్డు వైసీపీ మాజీ అధ్యక్షుడు బొడ్డు ఎర్రినాయుడు పార్టీలో తిరిగి చేరిక



మద్దిలపాలెం : గతం సంవత్సరం క్రితం వరకు 49 వార్డు అధ్యక్షుడిగా పనిచేసి కొన్నాళ్ళు గా పార్టీకి దూరంగా ఉన్న బొడ్డు ఎర్రినాయుడు మంగళవారం తిరిగి పార్టీలో చేరారు. ఆయనకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 49 వార్డు వైకాపా అభ్యర్థి అల్లు శంకరరావు,తోట రాజీవ్, చక్రధర్, ఐ.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత



క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహానుభావాలు మరియు మేథావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామాయణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవి'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసానికి వెళ్లినప్పడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్ధమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడదన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ

## సంకీర్తన

అనుక్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజావంతురాలామె. క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అవోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తలపెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం. ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో

# ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించింది

### మాజీ మంత్రి, విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిం చిందని మాజీమంత్రి విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మగళవారం విశాఖలో చెప్పారు. మొత్తం ప్రైవేటీకరణ చేయ నున్నట్లు గతంలోనే నరేంద్ర మోడీ చెప్పారు ప్రధాన కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న పోరాటాలను కేంద్రం పట్టించుకోకుండా తాను చేయాల్సింది చేస్తుందని ఆయన చెప్పారు. సోమవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ విషయం పై పార్లమెంట్ లో ఎంవివి.సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు నిర్మల సీతారామన్ చెప్పినట్లు గంటా శ్రీనివాసరావు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ముగిసిన అధ్యాయం గా తెలిపారు. ఎప్పటికైనా అందరము పేరుకొని అన్ని పార్టీలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయసాయిరెడ్డి ఢిల్లీ లో పాదయాత్ర చేస్తే నీతో కలిసి వచ్చి పాదయాత్ర చేస్తే ఎందుకు మేము సిద్ధంగా ఉన్నామని గంటా తెలిపారు. గౌతమ్ రెడ్డి చెప్పినట్లు రాజీనామా చివరి యాత్రలో మీరు ఉపయోగిస్తే పెంచుకోవడం సాధ్య మన్నారు. 23 మంది ఎంపీలు రాజీనామా చేస్తే ఢిల్లీ వైపు చూస్తుంది ఒక్కసారి ఆలోచించండి అని అన్నారు. ఆత్మగౌరం ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉన్నటువంటి స్టీల్ప్లాంట్ ప్రైవేటీ కరణ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పెషల్ స్టేటస్ ద్వారా ఏలాంటి మోసపోయిమో ఇప్పుడు స్టీల్ ప్లాంట్ విషయంలో మరల మోసపోయే అవకాశం ఉంది కావున అన్ని రాజకీయ పార్టీలు ఒకే మాట మీద ఉంటే మనం సాధించవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే మీ వెనుక వచ్చేందుకు సిద్ధంగా ఉన్నా రన్నారు. ఇప్పటికైనా ఎంఎల్‌ఏ లు ఎంపీ లు రాజీనామాలు చేయండి. డిల్లీ స్థాయిలో స్పందించాలంచే రాజీనామాలే అసలైన ఆయుదాలు మూకుమ్మడి రాజీనాలు చేస్తే స్టీల్ ప్లాంట్ కాపాడుకోవచ్చు. డిల్లీ మన వైపు చూడాలంటే అన్ని రాజకీయపార్టీలు కలసి పోరాటం చేయాలి. లేక పోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. పవన్ కళ్యాన్ కూడా స్పందించాలి విశాఖ వచ్చి నిరసన తెలపాలి. రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు అడుతోంది.

# మూలన చేరిన ఆసనం



భీమునిపట్నం: భీమునిపట్నం చైర్ పర్సన్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన కుర్చీ ఇప్పుడు ఎవరూ వినియోగించక మూలన చేరింది. భీమిలి మున్సిపాలిటీ ఏర్పడిన కొత్తలో 150 ఏళ్ల క్రిందట బ్రిటీష్ దేశస్తులు చైర్మన్ కోసం ఈ కుర్చీ ని రంగూన్ నుంచి తెప్పించిన టేకు కర్రతో చేయించారు. ఎంతో విశాలంగా ఆజానుబావుడు సైతం కుర్చీలో కూర్చొనేవిధంగా ఈ కుర్చీని చేయించారు. అప్పటి బ్రిటిష్ చైర్మన్ లు ఎంతో హుందాగా కూర్చున్న ఈ కుర్చీలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన చైర్మన్ లు కూడా 2009 వరకూ ఈ కుర్చీలోనే కూర్చున్నారు. ఈ కుర్చీలో కూర్చోడానికి మున్సిపల్ చైర్మన్ లకు తప్ప ఇంకా ఏ అధికారులు అర్హత లేదనే చెప్పాలి.అంతటి దర్పం ఒలకబోసిన ఈ ఆసనం ఇప్పుడు మూలన చేరింది. అప్పుడు మున్సిపాలిటీ గా ఉన్న ఈ భీమిలి ఇప్పుడు జివిఎంసి లో విలీనం కావడంతో కౌన్సిల్ మందిరం ఇప్పుడు వాటర్ వర్క్స్ వేసే గోదాం గా మారిపోయింది. ఈ ఆసనం మాత్రం ఒక మూలన చేరింది.

# ఎన్నికల విధులకు సన్నద్ధం




కంచరపాలెం : జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నకలకు సంబంధించి ఎయిర్ పోర్టు జోన్ పోలీసులు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల విధులలో పాల్గునేం దుకు ఉత్తర నియోజకవర్గం పరిధి ఆర్. అండ్. బి కూడలి ఎయిర్ పోర్టు జోన్ పోలీసు స్టేషన్ లో సిబ్బంది మంగళవారం వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీపాదరావు సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీసు సిబ్బంది ఎన్నికల విధులు సమర్ధ వంతంగా నిర్వహించాలని సిబ్బంది పనితీరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు.

## వ్యవసాయ రంగంలో మార్పులు రావాలి



అనంతపురం : పంటల సాగులో రైతులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించినపుడే అధిక లాభాలు వస్తాయని జేడీఏ రామకృష్ణ తెలిపారు. రెడ్డిపల్లి కేవీకేలో నిర్వహించిన 39వ వ్యవ సాయ శాస్త్రీయ సలహామండలి సమావేశానికి ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. కదిరి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన కదిరి లేపాక్షిరకం సాగుతో వేరుసెనగలో అధిక దిగుబడి సాధించ వచ్చన్నారు. నంద్యాల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త మురళీకృష్ణ మాట్లాడుతూ పరిశోధనా ఫలితాలు రైతులకు చేరితేనే ఫలితం ఉంటుందన్నారు. విస్తరణ శాస్త్రవేత్త ముకుందరావు మాట్లాడుతూ పంటల సాగులో పురుగు మందులు, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జాన్సన్, సహదేవరెడ్డి, మద్దిలేటి, రవికిశోర్ పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరుని ప్రసాదం ధరల పెంపు

నరసరావుపేట : కోటప్పకొండపై నెలవైన త్రికోటేశ్వరస్వామి వారి ప్రసాదాల ధరలు పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం లడ్డూ, అరిసె ప్రసాదాన్ని రూ.10 ధరకు విక్రయిస్తున్నారు. దీనిని రూ.15కు పెంచినట్టు ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. చాలా సంవత్సరాలుగా ధరలు పెంచలేదని, తయారీ వ్యయం పెరిగిన నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తెల్లవారుజామున త్రికోటేశ్వరునికి ప్రత్యేకంగా అభిషేకం చేసిన తర్వాత భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఉత్సవాల నేపథ్యంలో తొలి అభిషేకం తర్వాత మూలవిరాట్టును అలంకరిస్తారు. ఆ తరువాత గుడిలో అభిషేకాలు చేయించుకునే అవకాశం ఉండదు. ఈ మూడు రోజుల పాటు అభిషేక మండపంలో భక్తులు అభిషేకం చేయించు కునేందుకు అనుమతిస్తారు. ఇందుకు రూ.500 టిక్కెట్టు తీసుకోవాల్సి ఉంటుంది. భక్తులకు ఉచిత దర్శనంతో పాటు శీఘ్రదర్శనం, ప్రత్యేక దర్శనాలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులు రూ.200 టిక్కెట్టు తీసుకుని శీఘ్ర దర్శనం, రూ.100 చెల్లించి ప్రత్యేక దర్శనం క్యూలో స్వామిని దర్శించుకోవచ్చు ఎండ తీవ్రత కారణంగా ఇబ్బంది పడకుండా చలువ పందిళ్లు, షామియానాలు వేశారు.

### జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తున్న గుడివాడ ఖోఖో క్రీడాకారులు

గుడివాడ : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ గుడివాడ పట్టణ ఖోఖో క్రీడాకారులు రాణిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంక టేశ్వరరావు(నాని) అన్నారు. మంగళవారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని జిల్లా ఖోఖో సంఘం సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాద్, ఆర్‌వీఎల్ నరసింహారావు, జాజుల శ్రీనివాస్, కే సత్యనారాయణ, ఎన్ రవిబాబు, నాగేశ్వరరావు, కే అనురాధ, జి.హరినారాయణ తదితరులు కలిశారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులకు

# వైద్యం అందేలా మంత్రి కొడాలి నాని చర్యలు

### భోజనం, మంచినీటి శాంపిల్స్‌ను పరీక్షించాలని ఆదేశం

గుడివాడ : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం ఆర్‌సీఎం మిషనరీ స్కూల్లో అస్వస్థతకు గురైన విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న మంత్రి కొడాలి నాని సీఎం కార్యక్రమాల ప్రోగాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ మాధవీలతతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను వైద్యులు, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడుతూ గుడివాడ పట్టణంలోని ఆర్‌సీఎం మిషనరీ స్కూల్‌కు ఎంతో మంచి పేరు ఉందన్నారు. 70ఏళ్ళ కిందట మిషనరీ స్కూల్‌కు అనుబంధంగా హాస్పిటల్‌ను కూడా నెలకొల్పారని చెప్పారు. లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి వెళ్ళారన్నారు. చక్కని క్రమశిక్షణకు నిలయమైన ఈ పాఠశాలలో ఏడుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. 1వ తరగతి చదువుతున్న విద్యార్థులు తరగతి గదిలో ఉండగా కళ్ళు తిరుగుతున్నాయని, నిద్ర వస్తుందని చెప్పడంతో టీచర్ వారిని ముఖం కడుక్కోవాలని చెప్పారన్నారు. వెంటనే ఎదురుగా ఉన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పిన్నమనేని శివరామకృష్ణప్రసాద్‌ను పిలిపించి వైద్యం అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. డాక్టర్ పిన్నమనేని పిల్లలకు బ్లడ్, ఇతర పరీక్షలను నిర్వహించారన్నారు. అస్వస్థతకు గురైన పిల్లల్లో మత్తుకు సంబంధించిన లక్షణాలు కన్పించాయన్నారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో ఈ సంఘటన జరిగిందన్నారు.




పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న మంత్రి కొడాలి నాని

# ఘనంగా చందన రమేష్ పుట్టినరోజు వేడుకలు






రాజమహేంద్రవరం: ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, వైయస్సార్ సిపి నాయకులు, రాజమండ్రి రూరల్ మాజీ శాశన సభ్యులు చందన రమేష్ 59వ పుట్టినరోజు వేడుకలు రాజమహేంద్రవరం, స్థానిక గాందీపురంలో ఉన్న ఇంటివద్ద అభిమానులు, పార్టీ కార్యకర్తల నడుమ ఘనంగా జరిగాయి. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు, చేనేత సహకార సంఘం నాయకులు, దేవాంగ ప్రముఖులు, రాజమహేంద్రవరం పట్టణ, రూరల్ వైయస్సార్ సిపి నాయకులు, ప్రజానికం చందన రమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్ధనలు జరిపి రమేష్ ను ఆశీర్వదించారు. సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర ప్రదాన కార్యధర్శి, జిల్లా దేవాంగ సంఘం అద్యక్షులు తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజాసేవకు చిరునామా చందన రమేషని, చేనేత రంగం అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి చందన రమేష్ ఇతోదకంగా సహాయమందించారని అన్నారు. శాశన సభ్యునిగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చేసి శాశన సభ్యునిగా రమేష్ తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారని విశ్వనాథ్ అన్నారు. జిల్లా దేవాంగ సంఘం అసోసియేట్ అద్యక్షులు కెకె సంజీవరావు మాట్లాడుతూ చదువు విషయంలో ఎంతో మంది నిరుపేద పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన విద్యాదాత రమేష్ అని కొనియాడారు. పుట్టినరోజు సంధర్భంగా తనకు శుభాకాంక్షలు చెప్పిన అభిమానులందరికి చందన రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజాహితం కోసం శ్రమిస్థానని రమేష్ ప్రెస్ మీట్ సంధర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఫ్రంట్ రాష్ట్ర ఉపాద్యక్షులు చిందం రాధకిషన్, ఎల్.ఐ. సి.ఎంప్లాయిస్ రాష్ట్ర నాయకులు పి.రాంకుమార్, ఎస్.సి.నాయకులు, అడ్వకేట్ చింతపర్తి రాంబాబు, వైయస్సార్ పార్టీ నాయకులు ఎం.రవీంద్ర, వైయస్సార్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ చందన నాగేశ్వరరావు, యస్సీ యస్టీ, బిసి మైనారిటీ నాయకులు చందన రమేష్ ను అభినందించిన వారులో ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలి - ఎస్పీ బి.రాజకుమారి

విజయనగరం : విజయనగరం జిల్లాలో ఈ నెల 10న జరగనున్న ఒక మున్సిపల్ కార్పొరేషను, మూడు మున్సిపాల్టీలు, ఒక నగర పంచాయతీ ఎన్నికల నిర్వహణకు భద్రతా విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి మార్చి 9, మంగళవారం నాడు పోలీసు పరేడ్ గ్రౌండులో దిశా నిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ - మున్సిపల్ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భద్రతా సిబ్బంది రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని, ఎన్నికల విధులను నిష్పక్షపాతంగాను, పారదర్శంగా నిర్వహించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన అన్ని ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించామని, మున్సిపల్ ఎన్నికలను కూడా శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరిగే పోలింగు కేంద్రాలు స్ట్రైకింగు ఫోర్సు వాహనాలు వెళ్ళేందుకు వీలులేని విధంగా ఉంటే, ద్విచక్ర వాహనాలపై అవసరమైన సమయంలో సంఘటనా స్థలాలకు చేరుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ పోలింగు కేంద్రం వద్ద పబ్లిక్ అడ్రసింగు సిస్టమ్ ఉండే విధంగా చూడాలన్నారు. అదే విధంగా పోలింగు కేంద్రాల్లో వెలుగు ఉండే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టే విధంగా చూడాలన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా సమయస్ఫూర్తితో వ్యవహరించి, సమస్య సద్దుమణిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లుతో దురుసుగా ప్రవర్తించ వద్దన్నారు. పోలింగు కేంద్రాలకు 100మీటర్లు దూరం వరకు సర్కిల్స్ గీసి, ఓటర్లు మినహా మిగిలిన వారెవరూ రాకుండాను, గుమిగూడకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో కమ్యూనికేషన్ చాలా ముఖ్యమైనదని, పోలింగు కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషనులో 50 వార్డులకు, బబ్బిలి మున్సిపాల్టీలో 30 వార్డులు, పార్వతీపురం మున్సిపాల్టీలో 24 వార్డులు, సాలూరు మున్సిపాల్టీలో 29 వార్డులు, నెల్లిమర్ల నగర పంచాయతీలో 20 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ అన్ని భద్రతా చర్యలను చేపట్టిందన్నారు. ఎన్నికల్లో సమస్యలు సృష్టించేందుకు అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగా గుర్తించి, వారిపై 119 కేసులు నమోదు చేసి 1667మందిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేసామన్నారు. హిస్టరీ షీట్లు, గత ఎన్నికల్లో కేసులు ఉన్నవారిపై మరో 5 కేసులు నమోదు చేసి, 35మందిని బైండోవరు చేసామన్నారు.ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా 526 తుపాకులును స్వాధీనం చేసుకున్నామని,280 నాన్ బెయిలబుల్ వారంట్లును ఎగ్జిక్యూట్ చేసామన్నారు. సారా, మద్యం, గంజాయి అక్రమ రవా ణాను నియంత్రించేందుకుగాను ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టామని, సారా విక్ర యించే వారిపై 9కేసులు నమోదు చేసి 15.1 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకుగాను సుమారు 2500మంది పోలీసు సిబ్బంది, అధికారులను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు.



# ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ





పెద్దాపురం : మున్సిపల్ ఎన్నికలు జరుగు పట్టణ, నగర పంచాయతీ లకు మార్చ్ 10 న నెగిటిబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ ప్రకారం జి.ఒ నెం.69 ప్రకారం ఎన్నికల కమిషన్ సెలవు ప్రకటించినట్లు పెద్దాపురం రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్. మల్లిబాబు వెల్లడించారు. మంగళవారం పెద్దాపురం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ ఆర్డీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో యస్. మల్లిబాబు పాత్రికేయులతో మాట్లాడుతూ డివిజన్లో పెద్దాపురం, తుని మున్సిపాలిటీ లోనూ ఏలేశ్వరం నగర పంచాయతీ లోనూ పోలింగ్ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు వ్యాపార సంస్థలు వాణిజ్య షాపులు అన్నిటికీ ఎలక్షన్ కమిషన్ సెలవు ప్రకటించినట్లు ఆర్ డి ఓ తెలిపారు పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో 29 వార్డులో 40 వేల 563 మంది ఓటర్లు కలిగి ఉన్నారని తెలిపారు పోలింగ్ నిర్వహణకు 290 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరిలో 58 మంది పివో లు 58 మంది ఏపీవో లు ఇతర సిబ్బంది 174 మంది పోలింగ్ ప్రక్రియ పాల్గొంటున్నారని తెలిపారు మున్సిపల్ కమిషనర్ జి సురేంద్ర ఎన్నికల అధికారి గా వ్యవహరిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పోలింగ్ సిబ్బంది 100% పాల్గొన్నారు తెలిపారు పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని చెప్పారు కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కరోనా వ్యక్తికి ప్రత్యేకంగా పోలింగ్ చివర అరగంట ముందు కిట్టు ఇచ్చి ఓటు వేయడానికి సౌకర్యం కల్పించామని తెలిపారు శానిటేషన్ మాస్కులు ధరించి ఓటు నిర్భయంగా స్వేచ్ఛగా వేసుకోవడానికి ప్రత్యేకమైన భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఓటర్ స్లిప్పులు సచివాలయ సిబ్బందితో 91 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన వారు అడ్రస్ సరిగా లేకపోవడం ఊర్లో లేకపోవడం కారణాల వల్ల స్లిప్పులు అందించలేకపోయారు అని చెప్పారు వారికి కూడా పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ కేంద్రాలు ఏర్పాటు చేసి స్లిప్పులు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని, ఈ సమావేశంలో పెద్దాపురం డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో పెద్దాపురం సామర్లకోట తుని మున్సిపాలిటీ ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు, ఈ ఎన్నికలకు సంబంధించి సబ్ డివిజన్ లో ముగ్గురు డిఎస్పీలు 10 మంది సిఐలు 25 మంది ఎస్ఐలు 500 మంది సిబ్బంది అదేవిధంగా ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలో ఒక డి.ఎస్.పి పర్యవేక్షణ లో పోలింగ్ ఉంటుందని చెప్పారు వృద్ధులు వికలాంగులు వ్యాధిగ్రస్తులు అయినవారికి వారికి పోలింగ్ కేంద్రాలకు దగ్గరికి పంపించి ఓటు వేసే అవకాశం పోలీసు వారు సహకరిస్తారని తెలిపారు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల స్లిప్పులు అభ్యర్థులు కూడా పంపిణీ చేసేలా గా చెప్పడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక వార్డులలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దాపురం మున్సిపల్ పరిధిలో ఉదయం 7 గంటల నుండి పోలింగ్ మెటీరియల్ పోలీస్ సిబ్బందికి పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టామని అందరికీ మెటీరియల్ అందజేశామని అల్పాహారం, భోజనం అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు తర్వాత ప్రత్యేక బస్సులను వారి వారి వార్డులకు రూట్ అధికారులతో పంపించడం జరిగిందని తెలిపారు.

# ఈనెల 15న సత్యదేవ్ డిగ్రీ కళాశాలలో 'మెగా జాబ్' మేళా

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం డిగ్రీ కళాశాలలో ది.15-03-2021 తేదీ నాడు "అలివ్ ఫౌండేషన్" కాకినాడ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా నిర్వహించబడును.ఈ "జాబ్ మేళా" లో పాల్గొనే కంపెనీలు1) ఐసిఐసిఐ బ్యాంక్ 2)ఆర్ఎస్ మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 3)యన్.ఆర్.హెచ్.ఆర్. సొల్యూషన్స్ 3)శ్రీ భవానీ కాస్టింగ్ 3)స్టార్ హాస్పిటల్. ఈ కంపెనీలలో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ క్యాషియర్, మొబైల్ ఆపరేటర్, టెక్నీషియన్ మరియు స్టాఫ్ నర్స్ పోస్ట్ లు కలవు.ఈ "జాబ్ మేళా" లో పాల్గొనే యువతీ యువకుల యొక్క విద్యార్హతలు ఎంబీఏ,బీటెక్, డిగ్రీ,ఇంటర్,పదవ తరగతి, ఐ.టి.ఐ మరియు స్టాఫ్ నర్స్ పోస్ట్ కు జి.ఎన్.ఎం,బి.ఎస్.సి నర్సింగ్. పై ఉద్యోగాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు అందరూ ది. 15-03-2021 తేదీన అనగా సోమవారం తమ బయోడేటా మరియు సర్టిఫికెట్లు జిరాక్స్ లతో అన్నవరం సత్యదేవ్ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9:30 నిమిషాలకు హాజరుకావలెనని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

# ఈనెల 11న గుడివాడ రానున్న సీఎం జగన్మోహనరెడ్డి

## ఏర్పాట్లను పరిశీలించిన కొడాలి నాని, తలశిల



గుడివాడ : సీఎం జగన్మోహనరెడ్డికి పరమశివుని కృపా కటాక్షాలను సిద్ధింపజేయాలనే మహాసంకల్పంతో ఈ నెల 11వ తేదీన గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మహాశివరాత్రి పూజలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. సీఎం జగన్మోహనరెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సీఎం కార్యక్రమాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాంతో కలిసి మంత్రి కొడాలి నాని పరిశీలించారు. గుడివాడ-కంకిపాడు రోడ్డులోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అక్కడి నుండి ఎన్టీఆర్ స్టేడియానికి వెళ్ళే రోడ్డు మార్గాన్ని కూడా చూశారు. అంతకు ముందు ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే మహాశివరాత్రి పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కినేని కళాశాలలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా గుడివాడ పట్టణంలో ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం జగన్మోహనరెడ్డి విచ్చేస్తున్నారని చెప్పారు. ఉదయం 10.30గంటలకు తాడేపల్లిలోని నివాసం నుండి హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌పై దిగుతారన్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారన్నారు. అక్కడ జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అభిషేకం, పూర్ణాహుతితో శివ పార్వతులకు పూజలు నిర్వహిస్తారన్నారు. 10.50 గంటలకు స్టేడియం నుండి అక్కినేని కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా 12.10 గంటలకు సీఎం జగన్ తన నివాసానికి బయలుదేరతారన్నారు. 12.45గంటలకు సీఎం జగన్ తన నివాసానికి చేరుకుంటారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, గుడివాడ పట్టణ, పరిసర ప్రాంతాలు సస్య శ్యామలంగా మారాలని కోరుతూ ఈ శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మహాశివరాత్రి పర్వదినాన సూర్యోదయం నుండి అర్ధరాత్రి లింగోద్భవ కాలం వరకు రుద్ర పారాయణం, రుద్ర హెూమం, సహస్ర లింగార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శివపార్వతుల కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలను జరుపుకునేందుకు జాగరణ దీక్షను సంకల్పించా మన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పరమశివుడిని ఆనంద పర్చే ఈ ఉత్సవంలో ప్రజలంతా పాల్గొనాలని మంత్రి కొడాలి నాని విజ్ఞప్తి చేశారు.

# గృహిణులకు లయన్స్ ఎలైట్ చే పురస్కారాలు



కాకినాడ : లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో తొలిసారిగా క్లబ్ సభ్యులుగా కొనసాగుతున్న వారి గృహిణు(శ్రీమతులను) అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టి లయన్స్ సేవా కార్యక్రమాలలో నూతన ఒరవడికి శ్రీకారంచుట్టారు. అంత ర్జాతీయ లయన్స్ సంస్థలో ఇటువంటి వినూత్న సేవా ప్రోత్సాహ సత్కార కార్యక్రమానికి లయన్ డిస్ట్రిక్ట్ 316 బి గవర్నర్‌గా త్వరలో బాధ్యతలు చేపట్టనున్న ముంజులూరి విశ్వేశ్వరరావు శ్రీమతి రమాసుందరి మదిలో మెదలిన కొత్త ప్రాజెక్టు అమలుకు పాస్ట్‌డిస్ట్రిక్ట్ గవర్నర్ బాదం బాలకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. పిడిజి బాదం బాలకృష్ణ మాట్లాడుతూ లయన్స్ సేవా కార్యక్రమాల నిర్వహణలోను, ఆచరణలోను ముంజులూరి చేస్తున్న వివిధ అంశాలు విజయవంతం అవ్వడమేకాక పలువురి లయన్స్ క్లబ్‌లకు మార్గదర్శకంగా నిలుస్తోందని కొనియాడారు. సమాజంలో వివిద హెూదాలలో ఉన్న మహిళలను సత్కరించే కార్యక్రమాన్ని చేస్తున్న వ్యక్తులకు తమ ఇంటిద్వారా సమాజాఅభివృద్ధికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరిస్తున్న గృహిణుల అంశాన్ని ఇప్పటివరకు మరచిపోవడం జరుగుతోందని అయితే ఈ అంశాన్నికూడా వెలగులోకి తీసుకురావడానికి ముంజులూరి దంపతులు చేసిన వినూత్న ఆలోచనా కార్యక్రమానికి లయన్స్ ఎలైట్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి తక్షణమే ఆచరణలోకి తీసుకురావడం గొప్పవిషయమన్నారు. మన విజయాలలో ప్రత్యక్షంగా భాగస్వామ్యం వహించే అర్ధాంగినికూడా సత్కరించి వారిగురించి నాలుగు మంచిమాటలు చెప్పడంద్వారా కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి సంస్క ృతి సంప్రదాయాలపట్ల అవగాహన కల్పించడానికి ఉత్తమ ఆలోచనగా కీర్తించారు. ఈ నూతన విధానాన్ని ప్రతీ లయన్స్ సభ్యులు ఆచరణలోకి పెట్టడంద్వారా లయనిజం యొక్క ప్రగతి, పురోగతి, ప్రోత్సాహం అధికంగా పొందగలమన్న ఆకాంక్షను డా. బాదం బాలకృష్ణ వ్యక్తం చేశారు. త్వరలో లయన్స్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ తన అర్ధాంగిఅయిన శ్రీమతి రమాసుందరిచే అప్రయత్నంగా వచ్చిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గృహిణులు కూడా మహిళలే వారినికూడా సత్కరించుకోవడం భర్తగా ప్రధమ కర్తవ్యమన్న గురుతర బాధ్యతను గుర్తుచేసిందని చెప్పారు. ఈ విషయాన్ని కొద్దిగంటల సమయంలోనే ఫోన్ ద్వారా సభ్యు లందరిని సంప్రదించడంద్వారా సభ్యులందరూ ఆమోదం తెలిపి ఆచరణకు అవకాశం కల్పించడంపట్ల ధన్యవాదాలుతెలుపుకున్నారు. లయనిజంలో అనేకమంది కీర్తిశిఖరాలను అధిరోహించిన మహిళలను కూడా ప్రస్తావిస్తు కొత్త ప్రాజెక్టుకు లయన్స్ ఎలైట్ వేదికఅవ్వడం ఎంతో గర్వకారణంగా ప్రకటించారు. ఈ తరహా సన్మాన కార్యక్రమాల వల్ల కుటుంబ సభ్యులలోను కొత్త ఉత్సాహం పెరగడానికి దోహదపడుతుందని ఆయన చెప్పారు. పిడిజి బాదం బాలకృష్ణ సతీమణి కుసుమతో సత్కార కార్యక్రమాన్ని ముంజులూరి దంపతులు ప్రారంభించి సుమారు 35మంది గృహిణులకు దుశ్శాలువా, పుష్పమాల, ఫలాలతో సత్కరించి మహిళాదినోత్సవ అభినందనలు తెలిపారు. ఇదేవేదికపై ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటున్న మహిళలను మరియు జర్నలిజం రంగంలో సీనియర్‌గా సేవలు అందిస్తున్న శ్రీమతి యాతగిరి తుంగమణి పరశురామ్‌ను కూడా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు గుత్తి రామకృష్ణ, ఎమ్. సుబ్రహ్మణ్యం, సత్తి రెడ్డి నల్లబిల్లి, పైడా వెంకటనారాయణ, టివివి సత్యన్నారాయణ, ఎన్ శ్రీనివాస్, రంగాభట్ల శ్రీనివాస్, సాగర్, సాయి, కెప్టెన్ మల్లిఖార్జున్, భాస్కర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

జర్నలిస్టు పరశురామ్ మాట్లాడుతూ లయనిజరంగంతో గత మూడు దశాబ్దాలుగా పరిచయం ఉన్న తనకు ఈ కొత్త ప్రాజెక్టును ఆవిష్కరించడానికి వచ్చిన పిడిజి బాదం బాలకృష్ణ రూపకర్త ముంజులూరి విశ్వేశ్వరావులను అభినందిస్తు లయన్స్ క్యాలెండర్‌లో ఇటువంటి కార్యక్రమాలను కూడా ప్రవేశపెట్టవల్సిందిగా సూచన చేసారు. దీనివల్ల లయన్స్ సభ్యులలో కుటుంబ సభ్యుల భాగస్వామ్యం కూడా పెరిగే అవకాశం అధికంగా ఉంటుందని లయన్స్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు జన బాహుళ్యంలోకి పరిచయం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. తొలి సన్మానం పొందిన బాదం కుసుమను గృహిణులందరూ రోల్ మోడల్‌గా తీసుకున్న యెడల వారి వారి భర్తల ప్రగతికి ఎంతో సహాయ సహకారాలు అందించిన వారవుతారని గృహిణులు ఆలోచించాల్సిందిగా కోరారు. లయన్స్ సేవాకార్యక్రమాల నిర్వహణలోను కొత్త ప్రాజెక్టులు రూపొందించడంలోను డా. బాలకృష్ణ ఎన్నో ప్రశంశలను పొందారని అదేమార్గంలో ముంజులూరి పయనిస్తు సమాజానికి అవసరమైన ప్రాజెక్టులను అందించడంలో ప్రత్యేక శ్రద్ధకనబర్చాల్సిందిగా కోరారు.

# చెయ్యి కోల్పోయిన బాలికకు లక్ష రూపాయల సహాయం

మాకవరపాలెం : రెండేళ్ల కిందట కరెంట్ షాక్‌తో ఒక చేయి కోల్పోయిన మాకవరపాలెం మండలం బయ్యవరం గ్రామానికి చెందిన బాలిక సింగంపల్లి దివ్యకు అదే గ్రామానికి చెందిన సకల విజయ్ లక్ష రూపాయలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బయ్యవరం ఎంపిపి స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న దివ్య రెండేళ్ల కిందట నర్సీపట్నంలో కరెంట్ షాక్ గురై కుడి చెయ్యిని కోల్పోయింది. బాలికను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన విజయ్‌ను గ్రామ సర్పంచ్ కాశీవిశ్వనాథ్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు.



# కేంద్రం నిర్ణయం పై ఉక్కు కార్మికులు ఆగ్రహం

## - ప్రధాని మోడీ, ఎమ్మెల్యే నాగిరెడ్డి ల దిష్టిబొమ్మలు దగ్ధం









గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్లో 100 శాతం వాటాలను కేంద్రం కలిగి ఉందని, వాటిని ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంట్ లో చేసిన ప్రకటనపై విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ప్రకటనను నిరసిస్తూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కూర్మన్నపాలెం కూడలిలో వేలాది మంది కార్మికులు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. అర్ధరాత్రి వరకు నిర్బంధం కొనసాగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఎమ్మెల్యే నాగిరెడ్డి దిష్టిబొమ్మ లను దహనం చేశారు. చేతగాని ముఖ్యమంత్రి, చేతగాని ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. అమ్మేది ఎవడ్రా....కొనేది ఎవడ్రా...అంటూ నినదించారు. దీంతో సుమారు ఆరు కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దారి మళ్లించారు. మంగళవారం అదే పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పోరాట కమిటీ కన్వీనర్ జె. అయోధ్య రామ్ మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణకు కేంద్రం పూనుకుంటే రాష్ట్ర ప్రజలతా కలిసి బిజెపిని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు జరుగుతుంటే స్టీల్ ప్లాంట్ ప్రాధాన్యత కేంద్రానికి అర్థం కవడం లేదా అని ప్రశ్నించారు. విశాఖ, అరకు ఎంపీలు ఎంవివి. సత్యనారాయణ, జి. మాధవి అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తూ కేంద్ర క్యాబినెట్, ఎకనమిక్స్ ఎఫైర్స్ కమిటీ సంయుక్తంగా జనవరి 27న ఉక్కు ప్రైవేటీకరణకు నిర్ణయించాయని, దీనికే కేంద్రం కట్టుబడి ఉందని పేర్కొన్నారని తెలిపారు. పూర్తిస్థాయి కెపాసిటీ వాడుకోవడం, సమర్థవంతంగా నడపడం కోసం ఉక్కు పరిశ్రమను అమ్మాలని నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి చెప్పడం దారుణమన్నారు. కేంద్రం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికుల భూములు త్యాగం చేసి వారి శ్రమను దానం చేసి స్టీల్ ప్లాంట్ ను నవరత్న కంపెనీగా నిలబెడితే, రాష్ట్రానికి వాటా లేదని అమ్మేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. కార్పొరేటీకరణను భుజానికెత్తుకున్న మోడీ ప్రభుత్వం కన్నూమిన్నూ కానకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. దీనిని రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోబోరని,కేంద్రానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్లు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కో కన్వీనర్లు కె. సత్యనారాయణ, గంధంవెంకటరావు, నాయకులు వైటి.దాస్, జి. బోసుబాబు, సంపూర్ణం, బొడ్డు పైడిరాజు, వై. మస్తానప్ప, దొమ్మేటి అప్పారావు, డి.సురేష్ బాబు, వరసాల శ్రీనివాస్, శ్రీనివాసులు నాయుడు, డేవిడ్, ఎం. పెంటయ్య, సన్యాసిరావు, అధిక సంఖ్యలో కార్మికులు, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ ఆరోగ్యానికి ఎంతో మేలు..

నిమ్మరసంలోని అనేక హెల్త్ మరియు బ్యూటీ బెనిఫిట్స్ గురించి వినే ఉంటారు. ఈ సిట్రస్ ఫ్రూట్ ను వివిధ రకాలుగా, వివిధ కారణాలకు ఉపయోగిస్తుంటారు. ఈ సిట్రస్ ఫ్రూట్ నిమ్మకాయ యొక్క రసాన్ని, ఒప్పులుగా, నిమ్మ తొక్క మరియు నిమ్మ గుజ్జు ఇవన్నీ కూడా అనేక చర్మ మరియు ఆరోగ్య సమస్యల నివారణకు ఉపయోగించి ఉంటాము. ఈ సిట్రస్ ఫ్రూట్లో సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉంది. పుల్లని మరియు ఉప్పగా ఉండే నిమ్మ ఆరోగ్యం మరియు చర్మానికి చాలా మేలు చేస్తుంది. నిమ్మరసం కలిపిన నీటిని ప్రతి రోజూ ఉదయం పరకడుపుతో త్రాగాలని చాలా మంది చెప్పడం మీరు వినే ఉంటా రు. ఆరోగ్యకరమైన శరీరంకు మరియు మెరిసేటి కాంతివంతమైన చర్మ సౌందర్యానికి, ఈ లెమన్ వాటర్ చాలా అద్భుతంగా సహాయపడుతుంది. లెమన్ వాటర్ వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. తేలికగా బరువు తగ్గించే బాడీని స్లిమ్ గా మార్చే లెమన్ డైట్:క్లిక్ చేయండి ముఖ్యంగా బరువు తగ్గించుకోవడం నుండి శరీరాన్ని డిటాక్సిఫై చేయడం వరకూ, లెమన్ వాటర్ ఒక ఉత్తమ నేచురల్ రెమెడీగా మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను అంధిస్తుంది. నిమ్మరసాన్ని తీసుకోవడానికి అనే మార్గాలున్నాయి. ఈ నిమ్మరసానికి మీరు వేరే ఏదైనా పండ్లను లేదా పండ్ల రసాలాను మిక్స్ చేసి, మరింత రుచికరంగా తీసుకోవచ్చు. నిమ్మకాయలోని వైద్యపరమైన 13 ఆరోగ్య సద్గుణాలు: క్లిక్ చేయండి ప్రతి రోజూ ఉదయాన్నేపరకడుపున లెమన్ వాటర్ ను తీసుకోవడం వల్ల అనేక ప్రయోజ నాలను పొందవచ్చు. వికారం తగ్గించుకోవడానికి, బౌల్ల్ క్లియర్ చేసుకోవాడా నికి, శరీరాన్ని డిటాక్సి ఫై చేసుకోవడానికి. లివర్ శుభ్రపరుచుటకు, శ్వాస సంబంధిత సమస్యల నివార ణకు మరియు మరీ ముఖ్యంగా బరువు తగ్గించుకోవ డానికి, చాలా మంది డైటర్స్ గోరువెచ్చని లెమన్ వాట ర్ ను ఉదయాన్నే తీసుకుంటారు. అలా పరకడుపు గోరువెచ్చని లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు కణాలు విచ్ఛిన్నం కాబడుతాయి. అందువల్ల, ఈ వార్మ్ లెమన్ వాటర్ లో ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉండటాన్ని మీరు తెసులుకో వడం కోసం....

బరువు తగ్గిస్తుంది ఉదయాన్నేఒక గ్లాసు గోరువెచ్చని లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల బరువు తగ్గించుకోవడం అనేది బాగా తెలిసిన ఒక అద్భుత ప్రయోజనం. మంచి ఫలితం కోసం ఇందులో పంచదార కాకుండా తేనె మిక్స్ చేసుకోవాలి.

లివర్ ప్యూరిఫికేషన్ లివర్ డిటాక్సిఫై చేయడంతో పాటు ప్రోటీనులను మరియు బయోకెమికల్స్ ను ఉత్పత్తి చేయడంతో జీర్ణక్రియకు బాగా సహాయపడుతాయి. ఉదయాన్నే పరకడుపున గోరువెచ్చని లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల అవసరం అయ్యే ఎంజైమ్స్ ను ఉత్పత్తి చేస్తుంది. లెమన్ వాటర్ యూరినేషన్ పెంచి కిడ్నీలను శుభ్రపరుస్తుంది మరియు కిడ్నీ ఇన్ఫెక్షన్స్ ను నివారిస్తుంది. శ్వాససంబంధిత సమస్యలకు చికిత్సవంటిది జలుబు, దగ్గు వంటి సమస్యలే కాకుండా, ఆస్తమా మరియు అలర్జీలతో బాధపడే వారికి ఇది ఒక ఉత్తమ వంటింటి ఔషధం.

మెరిసే చర్మం కోసం నిమ్మరసం శరీరంలో ముఖ్యమైన అవయవాలను శుభ్రం చేయడం మరియు డిటాక్సిఫై చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా కనబడుతుంది. యాంటీ ఏజింగ్ ఉదయాన్నే నిమ్మరసం త్రాగ డం వల్ల మరో గొప్ప ప్రయోజనం యాంటీఏజింగ్ వయస్సైనవారిగా కనబడనియ్యదు. ఇందులో ఉండే సిట్రిక్ ఆసిడ్ ముడుతలు మాత్రమే తగ్గించడం కాకుండా, మొటమలు, మచ్చలకు ఉత్తమం ఔషదం. ఓరల్ హెల్త్ ఈ సిట్రస్ ఫ్రూట్ నేచురల్ మౌత్ రిఫ్రెషనర్. చెడు శ్వాసతో పోరాడుతుంది మరియు సున్నితంగా నొప్పిని నివారిస్తుంది మరియు దంత క్షయంను నివారిస్తుంది.

ఓరల్ హెల్త్ ఈ సిట్రస్ ఫ్రూట్ నేచురల్ మౌత్ రిఫ్రెషనర్. చెడు శ్వాసతో పోరాడుతుంది మరియు సున్నితంగా నొప్పిని నివారిస్తుంది మరియు దంత క్షయంను నివారిస్తుంది. మార్నింగ్ సిక్ నెస్ ను నివారిస్తుంది గర్భిణీ స్త్రీలు ఎవరైతే మార్నింగ్ సిక్ నెస్ తో బాధపడుతుంటారు అవారు గోరువెచ్చగా ఉండే లెమన్ వాటర్ ను ఒక గ్లాసు తీసుకోవడం వల్ల ఇది మార్నింగ్ సిక్ నెస్ మరియు వికారంకు విరుగుడుగా పనిచేస్తుంది. బౌల్ ను క్లీన్ చేస్తుంది ఇర్రెగ్యులర్ బౌల్ మూమెంట్, మల బద్ధక సమస్యలున్నప్పుడు లెమన్ వాటర్ ఒక నేచు రల్ రెమెడీగా పనిచేస్తుంది.


ఇది జీర్ణక్రియను మెరుగు పరచడంతో పాటు, శరీరం టాక్సిన్స్ ను తొలగిస్తుంది.




# మీ లివర్ డేంజర్ జోన్ లో ఉన్నది.. తెలిపే కొన్ని లక్షణాలు...

మన శరీరంలో అత్యంత పెద్ద అవయవం కాలేయం(లివర్). మన శరీరం ఆరోగ్యంగా ఉంచడానికి అనేకవిధాలుగా ముఖ్య విధులను నిర్వర్థిస్తుంది. మన శరీరంలో అతిపెద్ద అవయవం లివరే..!లివర్(కాలేయం) పెద్ద అవయవమే కాదు అతి ప్రత్యే కమైన అవయవం కూడా! శరీరంలో ఐదుకి పైగా పనుల్ని నిర్వర్తిస్తోంది. వెయ్యికి పైగా ఎంజైమ్స్ని లివర్ తయారు చేస్తుంటుంది. శరీరంలో ఎక్కడైనా గాయం అయినప్పుడు రక్తం కొద్దిసేపు కారి, అక్కడ గడ్డకట్టి, రక్తం కారిపోతోందంటే అందుకు అవసరమైన ఎంజైమ్స్ని లివరే ఉత్పత్తిచేస్తుంది. అనారోగ్యాలు కలిగినప్పుడు, వాటినుంచి తట్టుకోవడానికి అవసరమైన యాంటిబాడీస్ని కాలేయమే(లివర్) ఉత్పత్తి చేస్తుంది. మద్యపానం ఒక్కటే లివర్ డ్యామేజ్ కు కారణం కాదు. మేము మద్యం త్రాగము కాబట్టి మాకు లివర్ డ్యామేజ్ సమస్యలు ఏం ఉండవనుకోవడం చాలా పొరపాటు. కొన్ని సార్లు మీరు తీసుకొనే ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల కాలేయం చుట్టూ అధికంగా క్రొవ్వు చేరుతుంది. దీన్ని ఫ్యాటీ లివర్ సింధ్రోమ్ అంటారు. అంతే కాదు దీన్ని లివర్ డ్యామేజ్ గా కూడా వర్గీకరిస్తారు. అంతే కాదు కాలేయ వ్యాధులు వివిధ రకాలుగా ఉన్నాయి.

లివర్(కాలేయ)వ్యాధులను ఉత్తమ చికిత్సనందించే 14 హోం రెమెడీస్ చిన్న వయస్సులోనే లివర్ డ్యామేజ్ అయితే అది ప్రాణానికే ప్రమాధంగా గుర్తించాలి . అందుకు లివర్ డ్యామేజ్ లక్షణాలను వెంటవెంటనే గుర్తించాలి. ఎందుకంటే ఎటువంటి సంకేతాలు లేకుండా లివర్ డ్యామేజ్ అవుతుంటాయి. సడన్ గా బయటపడుతుంటాయి. కాబట్టి, మనకు తెలియకుండా లివర్ డ్యామేజ్ కు కారణం అయ్యే కొన్ని లక్షణాలు ఈ క్రింది విధంగా గుర్తించండి... ఆరోగ్యాన్ని కాపాడుకోండి.



**లివర్ ఫైబ్రోసిస్:** లివర్ డ్యామేజ్ అవ్వడం వల్ల కణజాలాల్లో ఫైబ్రయోస్ స్కార్స్ వల్ల కాళ్లల్లో కొద్దిగా వాపులు కనబడుతాయి.

**కామెర్లు:** చర్మంలో పసుపుపచ్చవర్ణంలో మరియు కళ్ళు లేత పసుపు రంగులోకి మారినట్లైతే అది జాండీస్ (కామెర్ల)కు చిహ్నంగా గుర్గించాలి. పాలిపోయిన చర్మం, కళ్ళు పచ్చరంగులో మారడం దెబ్బతిన్న కాలేయానికి లక్షణాలు.

పచ్చని చర్మం, తెల్లని కళ్ళు బిలిరుబిన్ (బిల్ పిగ్మేంట్) వలె రక్తంలో పెరుగు తుంది, ఇది శరీరం నుండి మలినాలను తొలగించ లేదు.

**లివర్ సిస్ట్:** కాలేయంలో సిస్టులు (గడ్డలు)వంటివి ఏర్పడినప్పుడు నొప్పి మెలిపెడుతుంటుంది. పరిస్థితి తీవ్రమైనప్పుడు లక్షణాలు బయటపడుతాయి. పొత్తికడుపు, ప్రత్యేకంగా పొత్తికడుపు పైన కుడివైపు మూలన లేదా పక్కటేముకకు కింద కుడి భాగంలో నొప్పి ఉంటే అది కాలేయం దెబ్బతిన్న లక్షణాన్ని సూచిస్తుంది.

**హెపటైటిస్:** లివర్ సమస్యలు తీవ్రమైనప్పుడు, అలాంటి పరిస్థితిని హెపటైటిస్ గా పిలుస్తారు . ఇలాంటి స్థితిలో వాంతులు, అలసట, జ్వరం, కళ్ళు తిరగడం, మరియు జలుబు వంటి లక్షణాలుతో రోగి బాధపడుతారు.

**ఆల్కహాల్ తీసుకోవడం:** జీవక్రియలు సరిగా పనిచేయనప్పుడు ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల, కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది.

మగతగా ఉండటం మరియు గందరగోళం వంటి లక్షణాలు కాలేయ సమస్యలను సూచిస్తుంది.

**వికారం:** కాలేయం సరిగా పనిచేయనప్పుడు, వికారంగా అగుపించవచ్చు. తిన్నది సరిగా జీర్ణం అవ్వని పరిస్థితిలో వెంటనే డాక్టర్ ను సంప్రదించి, చికిత్స చేయించుకోవాలి.

**మూత్రం ముదురు రంగులో ఉండటం:** కాలేయ వ్యాధులకు మరో సూచన డార్క్ ఎల్లో యూరిన్ . ఇలాంటి పరిస్థితిలో మెడికల్ చెకప్ తప్పనిసరి.

**అలసట**: దీర్ఘకాలం పాటు, తరచూ అలసటకు గురి అవుతున్నట్లైతే అది కాలేయ వ్యాధిలకు సూచన. ఇలాంటి వాటికి కేవలం వైద్యపరమైన టెస్ట్ లు మాత్రమే నిర్ధారించగలవు.

పొడి కళ్ళు మరొక కంటి ఆందోళనగా పొడి కళ్ళు అని చెప్పవచ్చు. కంటి లూబ్రికేట్ గా కంటిని ఉంచేందుకు తగినంత కన్నీళ్లు నిర్వహించడం లేదని అర్థం. కన్ను మంట మరియు చాలా అసౌకర్యంగా ఉంటుంది.

పొడి కళ్ళు అనేవి ఎక్కువగా కంప్యూటర్ వాడకం లేదా చాలా ఎక్కువగా బయట గాలి నుండి సంభవించవచ్చు.

ఈ పరిస్థితి సుదీర్ఘ కాలం ఉంటే, సంప్రదించాలి. పొడి కళ్ళ చికిత్సకు సాదారణంగా బయట తీసుకున్న కంటి డ్రాప్స్ వేసుకుంటే సరిపోతుంది.

కానీ ఈ సమస్య దీర్ఘకాలికంగా ఉంటే, చికిత్స ప్రణాళికలో పారుదల రంధ్రాలను పూరించే శస్త్రచికిత్స చేయాలి. కనురెప్పల కూడలిలో కన్నీళ్లు నిర్వహించడానికి ఈ చికిత్స అవసరం అవుతుంది.

# బరువు తగ్గించుకోవడానికి సహజ మార్గాలు

ప్రస్తుత జనరేషన్ లో చాలా మంది యువత తమ శరీర సౌష్టం కోసమని జిమ్ లు, ఫిట్ నెస్ సెంటర్లు చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. సుందరమైన శరీర సౌష్టం పొందడానికి, ఆకర్షణీయంగా కనబడటానికి వేలకు వేలు డబ్బు ఖర్చు చేస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఫలితం కనిపించినా, తర్వాత తర్వాత తిరిగి పూర్వ స్థితికి చేరుకుంటారు.

దాంతో ఒక్కోక్కో సారి విసిగు చెంది, అసలు డైయట్ చేయడమే మానేస్తారు. కాబట్టి కృత్రిమంగా కాకుండా సహజంగా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తే తప్పకుండా శాశ్వత పరిష్కారం ఉంటుంది. దాంతో అధిక బరువును తగ్గించుకోవడం ద్వారా సౌందర్యం మాత్రమే కాదు, ఆరోగ్యంగా కూడా ఉండగలుగుతారు.

**వేగంగా బరువు తగ్గాలంటే**
**వెంటనే వీటిని ప్రారంభించండి**

అధిక బరువు పెరిగితే ఒబేసిటి, కొలెస్ట్రాల్, అధిక బ్లడ్ ప్రెజర్ వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కో వలసి ఉంటుంది. కాబట్టి అధిక బరువును తగ్గించు కోవడానికి మీకు సహాయపడే కొన్ని చిట్కాలు మీకోసం


**వ్యాయామం:** వ్యాయామం చేస్తున్నా, ఆహార నియ మాలు పాటిస్తున్నా బరువు తగ్గటం లేదని చాలామంది వాపోతుంటారు. కానీ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంతగా దృష్టిపెట్టరు. బరువు తగ్గటానికి వ్యాయామం, ఆహార నియమాల వంటి వాటిని సరైన క్రమంలో చేయటం ఎంతో ముఖ్యం. అలాంటి కొన్ని వివరాలు .. వారానికి కనీసం 5-6 రోజులు వ్యాయా మం చేయటం తప్పనిసరి. అదీ 30-45 నిమిషాల పాటు వేగంగానూ చేయాలి. ముందు నెమ్మదిగా మొదలుపెట్టి క్రమంగా వేగం పెంచుకుంటూ వెళ్లాలి. మధ్యలో విశ్రాంతి తీసు కోవటమూ ముఖ్యమే. దీనివల్ల వ్యాయామం ఆపేసిన తర్వాత కూడా కేలరీలు ఖర్చు అవుతాయి. నిద్రలేమీ కారణమే నిద్రలేమి కూడా బరువు పెరగటానికి దోహదం చేస్తుంది. తగినంత నిద్రలేకపోతే జీవక్రి యలు మార్పు చెందుతాయి. ఇది అతిగా తినటానికి, స్థూలకాయానికి దారి తీస్తుంది. నిద్రలేమితో శరీరంపై పడే ఒత్తిడీ బరువు పెరగటానికి కారణమవుతుంది. ఆరోగ్య సమస్యలతో కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు.. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్ లోపం వల్ల జీవక్రియలు మందగిస్తాయి. ఇది బరువు పెరగటానికి బీజం వేస్తుంది. అధిక బరువు గలవారు నిపుణులతో థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. అవసరమైతే తగు చికిత్స తీసుకోవాలి. మితాహారం మేలు బరువు తగ్గకపోవటానికి ఎక్కువగా తినటమూ ఒక కారణమే. అందువల్ల మితంగా ఆహారం తీసుకోవాలి. నిపుణుల సలహా మేరకు చేసే పనిని బట్టి శరీరానికి రోజుకు అవసరమైన పోషకాలు, కేలరీల ప్రకారం ఆహారాన్ని తీసుకోవాలి.

ఒత్తిడి ముప్పు అధిక బరువు, ఒత్తిడి ఒకదాంతో మరోటి ముడిపడి ఉన్నాయని మరవరాదు. నిరంతరం ఒత్తిడితో బాధపడేవారిలో కార్టిజోల్ అనే హార్మోన్ ఉత్పత్తి ఎక్కువవుతుంది. ఇది ఆకలి పెరగటానికే కాదు కడుపు చుట్టూ కొవ్వు పేరుకుపోవటానికీ దోహ దం చేస్తుంది. రోజులో కొద్దిసేపు విశ్రాంతి పొందేలా చూసుకుంటూ ఒత్తిడికి దూరంగా ఉండొచ్చు.

పోషకమిళితమైన పదార్థాలను అల్పాహారం మానేస్తే సన్నగా మారిపోవడం చాలా సులువనుకుం టారు కొందరు. కానీ ప్రతిరోజూ అల్పాహారం తీసుకునే వారు త్వరగా చిక్కుతారని చెబుతోందో అధ్యయనం. అల్పాహారం తీసుకోవడం వల్ల మిగిలిన రోజులో ఆకలి తక్కువ కలుగుతుంది. దాంతో ఆహారాన్ని మితంగా తీసుకుంటాం. రోజంతా చురుగ్గానూ ఉండటం వల్ల శరీరానికీ వ్యాయామం అందుతుంది. జీవక్రియ ఆరో గ్యంగా మారుతుంది. ఇవన్నీ సన్నగా మారేలా చేస్తాయి. అయితే పోషకమిళితమైన పదార్థాలను ఎంచుకుంటేనే ఆ లాభాల్ని పొందవచ్చని చెబుతున్నారు నిపుణులు.

క్రమం తప్పరాదు వ్యాయామం నుంచి చేసే పని వరకూ ఏదైనా క్రమం తప్పకుండా చూసుకోవాలి. చాలాసార్లు వ్యాయామం చేయటం మానుకుంటే తిరిగి పరిస్థితి మొదటికి చేరుకుంటుంది. కాబట్టి అలాంటి సమయాల్లో కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లటం, ఆటలు ఆడుతూ హాయిగా గడపటం అల వాటు చేసుకోవాలి.


మద్యానికి దూరం ఏ రకం మద్యంలో నె%నా కొవ్వు ఉండదు కానీ కేలరీలు మాత్రం ఉంటాయి. కాబట్టి మద్యం తాగినవెంటనే కేలరీలు ఖర్చయ్యేలా చూసుకోవటం మంచిది. లేకపోతే అవి



బరువు పెరిగేలా చేస్తాయి. కూల్డ్రింకులు, సోడాలనూ అతిగా తాగరాదు. ఇవి రక్తంలోని చక్కెర మోతాదును కూడా పెంచుతాయి. వీటికి బదులుగా నీళ్లను తాగటం మేలు. తిండి మానేస్తే చేటు బరువు తగ్గటానికి చాలామంది మధ్యమధ్యలో తిండి తినటం మానేస్తుంటారు. దీనివల్ల కీడే ఎక్కువ. ఈ సమయంలో శరీరంలో అమైనో ఆమ్లం మోతాదును నియంత్రించుకోవటానికి కండరాలు క్షీణించటం ఆరంభిస్తాయి. దీంతో జీవక్రియలు మందగిస్తాయి. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవటం, తక్కువ మోతాదులో రోజుకి 5-6 సార్లు తినటం మంచిది. మంచి ప్రోటీన్లు గల అల్పాహారంతో రోజుని ప్రారంభించటం మేలు.

## ప్రేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే
# ఈ ఆహారాలు తినడం తప్పనిసరి

**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు స్రవించబడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయనట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయాలన్నా.. మలబద్దకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడుతాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్దకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయుల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...



**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి.

**తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహాయపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది.



**నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది.

అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్తృతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది.

**అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# నిద్రలేమి సమస్యను నివారించే.. హెల్తీ బెడ్ టైమ్ డ్రింక్స్

**రాత్రుళ్ళు** నిద్రించడానికి సమస్యగా ఉందా? అలాంటి వారికోసం నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. నిద్రలేమి సమస్యను నయం చేసుకోవడానికి వివిధ రకాల మందులు, వంటింటి చిట్కాలు, ఆయుర్వేద ట్రీట్మెంట్స్ మరియు ట్రిక్స్ తో ఇప్పటికి విసిగెత్తిపోయారా? అయితే ఇవన్నీ కాకుండా కొన్ని బెవరేజెస్ (పానీయాలను )మీరు ఎప్పుడైనా ట్రై చేశారా? ఈ పానియాలు మీరు రాత్రుల్లో త్రాగడం వల్ల గాఢంగా మరియు పీస్ ఫుల్ గా నిద్రించేలా చేస్తాయి. నిద్రకు ఉపక్రమింపచేసే 13 ఆశ్చర్యకరమైన ఆహారాలు రీసెంట్ గా జరిగిన ఒక పరిశోధన ప్రకారం రాత్రి సమయాల్లో 8 రకాల పానీయాలు నిద్ర బాగా పట్టేందుకు ఉపయోగపడు తాయని కనుగొన్నారు . ఈ ఎఫెక్టివ్ డ్రింక్స్ మీరు గాఢంగా నిద్రపోయేలా చేయడం మాత్రమే కాదు, మరుసటి రోజు మీరు మరింత ఉత్సహాం, ఆరోగ్యంగా.. అందంగా కనబడేలా చేస్తాయి. వార్మ్ టీ, హెర్బల్ టీ , చాక్లెట్ టీ మరియు మరికొన్ని పానీయాల లిస్ట్ ను మీకోసం..మీరు ప్రయత్నించడం కోసం ఉన్నాయి. వీటిని ప్రయత్నించి మంచి నిద్రను పొందండి. ఇటు అనారోగ్యాన్ని... అటు నిద్రాభంగి మను కలిగించే 10 ఆహారాలు.. బాగా నిద్రపట్టాలంటే కాఫీకి దూరంగా ఉండాలి. ఇది మిమ్మల్ని మేల్కొనేలా చేస్తుంది. మరియు రాత్రుల్లో తీసుకొనే పానియాల్లో షుగర్ చేర్చకుండా తీసుకోవడం వల్ల మరింత యాక్టివ్ గా పనిచేస్తాయి.

మంచిగా నిద్రపట్టేలా చేస్తాయి. మరి 8 బెస్ట్ బెడ్ టైమ్ బెవరేజెస్ ఏంటో ఒక సారి ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం. మంచి నిద్రతో మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

**హాట్ చాక్లెట్:** పాలలో హాట్ చాక్లెట్ సిరఫ్ ను మిక్స్ చేసి త్రాగడం వల్ల పొట్ట నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది మరియు నరాలను విశ్రాంతి పరుస్తుంది.

**మింట్ టీ:** కొద్దిగా నిమ్మరంస మిక్స్ చేసి పుదీనా టీని త్రాగడం వల్ల చిన్న పిల్లలు నిద్రపోయినంత గాఢంగా మీరు నిద్రపోతారు. మీరు నిద్రించడానికి ఒక గంట ముందు ఈ టీని ప్రయత్నించండి.

**చామంతి టీ:** చమోమెలీ టి స్మూతింగ్ బెవరేజ్. రాత్రి పడుకొనే ముందు ఒక గంట ముందుగా త్రాగాలి. ఈ టీ త్రాగడం వల్ల నరాలను విశ్రాంతి పరుస్తుంది మరియు ఒత్తిడి తగ్గిస్తుంది.

**కోక్:** చాలా మంది ఎక్కువగా ఇష్టపడే మరో బెవరేజ్ హాట్ కోక్. నిద్రలేమితో బాధపడే వారు వేడిగా ఉండే కోక్ త్రాగితో స్మూత్గా నిద్రపట్టే స్తుంది. దీన్ని మీ డైలీ హ్యాబిట్ గా మార్చుకోవాలి.

**గోరువెచ్చని పాలు:** నిద్రలేమితో బాధపడుతు న్నట్లైతే మీరు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక స్పూన్ హనీ మిక్స్ చేసి నిద్రించడానికి ఒక గంట ముందు త్రాగితే మంచి నిద్రపడు తుంది.

**బాదం మిల్క్:** బాదం మిల్క్ లో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల, బాదం పౌడర్ ను గోరువెచ్చని పాలలో మిక్స్ చేసి రాత్రి నిద్రించ డానికి ముందు త్రాగాలి.

**హనీ మిల్క్:** ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేసి త్రాగడం వల్ల వెంటనే నిద్ర పట్టేస్తుంది.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి





మధురవాడ : జీవీఎంసీ ఎన్నికల ప్రక్రియ చివరి ఘట్టంకి చేరింది అభ్యర్థుల భవిష్యత్తును ఓటర్లు నేడు తేల్చనున్నారు, ఎన్నికల ప్రత్యేక అధికారిని ప్రమీల గాంధీ పర్యవేక్షణలో మహా విశాఖ జోన్ 2 పరిధి లో గల 5 నుండి 9 వార్డులకు ఎన్నికల సంబంధించి గాను అన్ని ఎర్పాట్లు అధికారులు పూర్తి చేసారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ఉం డేందుకు తగు జాగర్తలు తీసు కున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ తమ పరిధిలో గల 170 పోలింగ్ కేంద్రా లకు సంబంధించి ప్రక్రియ పూర్తిచేశామని తెలిపారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులకు బ్యాలెట్ పత్రాలను బాక్స్ లను అందజేశారు.

వాటిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 27 రూట్లలో 58 బస్సు లను ఉపయోగించినట్లు తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించు కోవాలని అలాగే పార్థి ఒక్కరు మాస్క్ ధరించి కోవిడ్ నిబంధలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

కార్యక్రమంలో జోనల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# వేసవిలో విద్యుత్ కొరత ఉండకూడదు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: కృష్ణపట్నం, విజయవాడలో నిర్మాణంలో ఉన్న థర్మల్ యూనిట్లను వేగంగా పూర్తి చేయాలనిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన ఎనర్జీ డిపార్ట్‌మెంట్, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల పని తీరుపై క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు సబ్సిడీపై ఇస్తున్న కరెంటు, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకూ ఉచితంగా ఇస్తున్న కరెంటు సరఫరాపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటికి నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ప్రణాళిక వేసుకోవాలని ఆర్థికశాఖ అధికారులకు సూచించారు. థర్మల్ యూనిట్ల నిర్మాణం దీర్ఘ కాలం పాటు కొనసాగితే అవి భారంగా తయారవుతాయని తెలిపారు. సత్వరమే నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మేలు జరుగుతుందని అధికారులకు సూచించారు.

### విద్యుత్ కొరత లేకుండా చూసుకోండి

వేసవి దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తిపై సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వచ్చే మూడు, నాలుగు నెలల్లో విద్యుత్ కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా ఎంతమేరకు విద్యుత్ అవసరమవుతుందో ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న 15యూనిట్లకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూసుకోవాని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. బొగ్గు సరఫరాపై నిరంతరం సమీక్ష చేసి అవసరాలకు అనుగుణంగా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, ఇంధనశాఖ ఎక్స్ అఫిసియో ప్రిన్సిపల్ సెక్రటరీ జీ సాయిప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి ఎన్ శ్రీకాంత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోవిడ్ వాక్సిన్ తీసుకున్న ఉప ముఖ్య మంత్రి



శ్రీకాకుళం : రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ కోవిడ్ వాక్సిన్ ను మంగళ వారం తీసుకున్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వాక్సిన్ ను ఉప ముఖ్య మంత్రి తీసుకున్నారు. శ్రీకాకుళం పట్టణ కుటుంబ సంక్షేమ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎం పి.అన్నపూర్ణ ఉప ముఖ్య మంత్రికి వాక్సిన్ ను వేసారు. ఉప ముఖ్య మంత్రి కోవీషీల్డు వాక్సిన్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఉపముఖ్య మంత్రి మాట్లాడుతూ వ్యాక్సిన్ ఎంతో సురక్షితం అన్నారు. టీకా వేసుకున్నా.. ఎలాంటి దుష్ప్రభావం లేదు.. అపోహలు వద్దు.. నేను నా శ్రీమతితో కలిసి టీకా వేసుకున్నాను. టీకా వేసుకోవడానికి 5 నిమిషాలు కూడా పట్టలేదు. టీకా వేసుకున్న తర్వాత వైద్యుల పర్యవేక్షణలో కొద్ది సేపు ఉంటే సరిపోతుంది అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా టీకా అభివృద్ధి చేసిన మన శాస్త్రవేత్తల కృషి అమోఘమని ఉప ముఖ్య మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో 105 ప్రభుత్వ ఆసుపత్రులలోను, 9 ప్రైవేటు ఆసుపత్రులలోనూ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచామని, 60 ఏళ్ల పైబడిన వారికి, 45 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి వ్యాక్సిన్ వేస్తున్నామని వివరించారు. తొలిదశలో హెల్త్ వర్కర్ లకు వాక్సిన్ ప్రారంభించి జిల్లాలో ఇప్పటి వరకు 16,555 మందికి వాక్సిన్ వేయడం జరిగిందని, రెండవ దశలో ఫ్రంట్ లైన్ వర్కర్లు అయిన రెవిన్యూ, పోలీసు, పంచాయతీ, మునిసిపల్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకువచ్చి ఇప్పటి వరకు 18,914 మందికి వాక్సిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఇందులో 2,974 మంది పోలీసులు ఉన్నారని చెప్పారు. 60 ఏళ్లు పైబడిన 6,244 మందికి వ్యాక్సిన్ వేసారని చెప్పారు. 28 రోజుల తర్వాత రెండవ డోసు వేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఆరోగ్యశ్రీ సదుపాయం ఉన్న 9 ప్రైవేటు ఆసుపత్రులలో కూడా వ్యాక్సిన్ అందుబాటులో ఉంచారని చెప్పారు. జనవరి 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి వాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.


మరికొద్ది రోజుల్లో సామాన్య ప్రజలకు కూడా టీకా అందుబాటులోకి తీసుకువచ్చి, కరోనా రహిత సమాజంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వివిధ వార్డులలో తనిఖీలు నిర్వహించి వైద్యం పొందుతున్న వ్యక్తులతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటిండెంట్ డా.ఏ.కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సి.చంద్రనాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులుతదితరులు పాల్గొన్నారు.

# పదార్ధ విజ్ఞానంతో పారిశ్రామిక ప్రయోజనాలు

## గీతం అంతర్జాతీయ సదస్సులో నిపుణులు




సాగర్‌నగర్ : రసాయన శాస్త్ర ఆధారంగా అభివృద్ధి చేస్తున్న నూతన పదార్ధ విజ్ఞానంతో విస్తృత పారిశ్రామిక ప్రయోజనాలు ఉన్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు "మాలిక్యూల్స్ టు మెటీరియల్స్ ఫర్ సస్టైనబిలిటీ ఇన్ 21 సెంచురీ" (వర్చువల్) లో మంగళవారం నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన దాదాపు 400 మంది రసాయనిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సు ముగింపు సందర్భంగా ఐఐటి చెన్నై రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రమేష్ ఎల్ గర్దాస్ మాట్లాడుతూ తాము ప్రయోగ శాలలో అభివృద్ధి చేసిన అయానిక్ లిక్విడ్స్ పరిశ్రమలలో ఏవిధంగా ఉపయోగపడుతుంది వివరించారు. రసాయనిక పరిశ్రమలలో పెద్దఎత్తున ఉపయోగించే వివిధ ద్రావకాల కారణంగా కాలుష్య పరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వీటికి ప్రత్యామ్నాయ పదార్ధ విజ్ఞానం అవసరమన్నారు. ఏదైన నూతన పదార్ధాన్ని పారిశ్రామిక అవసరాలకు అభివృద్ధి చేసే సమయంలోని వాటి రీసైక్లింగ్, పర్యావరణ ఇబ్బందులు గురించి ఆలోచించి సిద్ధంగా ఉండాలన్నారు. నార్త్ ఈస్టర్న్ యూనివర్సటీ (బోస్టన్) కెమికల్ బయాలజీ ప్రొఫెసర్ జార్జి ఎ.ఓధోర్తి ప్రకృతి వనరుల ఆధారంగా అభివృద్ధి చేస్తున్న నూతన పదార్ధ విజ్ఞానాన్ని వివరించారు. బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.వి.బలరామకృష్ణ, దక్షణ కొరియా పరిశోధకుడు ప్రొఫెసర్ ఎమ్.జీవన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సదస్సు సంధాన కర్తగా రసాయన శాస్త్ర ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. వేణుగోపాల్, ప్రొఫెసర్ అనిమాధదిచి, ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ వ్యవహరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ బి.ఎస్.ఎ. ఆంద్రూస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల కోసం సమగ్ర వెబ్‌సైట్

- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- గ్రామీణ జీవనం, సమాజం, సమస్యలపై ఉత్తమ కథనాలకు అవార్డులు



విజయవాడ: ప్రభుత్వ పథకాల కోసం సమగ్రమైన వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తున్నామని.. ఇది ప్రభుత్వానికి, జర్నలిస్టులకు వారధిలా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చామని.. ఆన్‌లైన్‌లో శిక్షణకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులోకి తెస్తున్నామని వెల్లడించారు. "జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించే బాధ్యత అకాడమీ చేపట్టింది. అకాడమీ పుస్తకాలు కూడా రాయించాం. వాటిని పీడీఎఫ్ రూపంలో అందుబాటులోకి తెచ్చాం. కొత్తగా జర్నలిజంలోకి ప్రవేశించిన వారికి యూనివర్సిటీలో కోర్సులు స్పాన్సర్ చేస్తున్నాం. దీనికోసం మూడు యూనివర్సిటీలతో ఎంఓయూ కుదుర్చుకున్నామన్నారు. కోర్సు చేసిన వారితో ఇంటర్న్‌షిప్ కూడా చేయిస్తాం. అకాడమీ ద్వారా సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులోకి తెస్తున్నాం. గ్రామీణ జీవనం, సమాజం, సమస్యలపై రాసిన కథనాలపై ఉత్తమ కథనాలకు అవార్డులు ఇస్తాం. సాంకేతిక అంశాలపై కూడా శిక్షణ తరగతులు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నాం. బిజినెస్, స్పోర్ట్స్ అంశాలపై కూడా శిక్షణ ఇప్పిస్తాం. నైతిక విలువలు కలిగిన రచనలు చేసినప్పుడే సంపూర్ణ జర్నలిస్టులుగా నిలుస్తామని" దేవిరెడ్డి శ్రీనాథ్ పేర్కొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ మాది ! అమ్మే హక్కు కేంద్రానికి లేదు?

- స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఐక్యవేదిక

- స్టీల్‌ప్లాంట్ ఆమ్మడాన్ని వ్యతిరేకిస్తూ మోడీ దిష్టబొమ్మ దగ్ధం





విశాఖపట్నం: స్టీల్ ప్లాంట్‌ను వందశాతం ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంట్లో ప్రకటించడాన్ని ఖండిస్తూ ఈరోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కమిటీ (అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన జరిగింది. నరేంద్ర మోడీ దిష్టి బొమ్మని కార్మిక సంఘాల నాయకులు తగలబెట్టారు. దిష్టిబొమ్మను తలపెట్టకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయినా దాన్ని ఆందోళనకారులు తగలబెట్టారు.

ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ సిఐటియు గ్రేటర్ విశాఖ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మే హక్కు ఎవడిచ్చాడని, అమ్మితే బీజేపీకి పుట్టగతులుండవని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల ద్వారా స్టీల్ ప్లాంట్ కాపాడుకుంటారని బిజెపి ప్రభుత్వానికి హెచ్చరించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పోరాడి సాధించుకున్నదని, నాడు రైతులు 22 వేల ఎకరాల భూమిని ఇవ్వబట్టే స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఇక్కడ జరిగిందని, స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం 32 మంది ప్రాణాల త్యాగం చేశారని, 67 మంది ఎమ్మెల్యేలు, 6గురు ఎంపీలు రాజీనామా చేయడంతో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్‌ని మోడీ గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రారాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు ఇవ్వని బిజెపి ఉన్నవి అమ్మేయడానికి సిద్ధపడటం దుర్మార్గమన్నారు. ఆంధ్రరాష్ట్రానికి బిజెపి ఇప్పటికే తీవ్రద్రోహం చేసిందన్నారు. స్టీల్‌ప్లాంట్ అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ప్రజలు రోజూ ఆందోళనలు చేపడుతుంటే దానికి తలొగ్గకుండా పుండుమీద కారంచల్లినట్లు పరిశ్రమని అమ్మితీరుతామని ప్రకటించడం దుర్మార్గమైనది. కేంద్ర బీజేపీ ప్రకటన రాగానే స్టీల్ ప్లాంట్‌లో పెద్ద ఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారని అన్నారు. అలాగే రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి దానికి సహకరిస్తున్న జనసేన పార్టీను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ అముతామన్న బీజేపీపై పార్లమెంట్లో తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి పార్టీల ఎంపీలు ఏకమై పోరాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అద్యక్షులు ఆర్కేఎస్వీ కుమార్, ఎం.సుబ్బారావు, వై.రాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, పాపినాయుడు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నాగభూషణం, ఈశ్వరరావు, సిఐఎఫ్‌టియు కనకరావు, ఎఐఎఫ్‌టియు గణేష్‌పాండా, ఎఐసిసిటియు శంకరరావు, పబ్లిక్‌సెక్టార్ కో-ఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ఐద్వా కార్యదర్శి జి.ప్రియాంక, కె.కుమారి, అరుణోదయ సాంస్కృతిక విభాగం నిర్మల, ప్రజానాట్యమండలి నాయకులు దండునాగేశ్వర రావు, ఎం.చంటి, వార్వా కార్యదర్శి బి.బి.గణేష్, వైఎస్ఆర్‌టియు నాయకులు దాడి సత్యన్నారాయణ, యూనివర్శిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.ఎస్.కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com